నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 10, జనవరి 2026 16 పేజీలు





## హోటల్లు, దాబాలు, ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి, జనవరి 9**
ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా ఆహార భద్రత అధికారులు హోటల్లు, దాబాలు, , ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో

2లో...

# మిర్యాలగూడలో.. ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు బీహార్ కూలీలు మృతి



2 లో..

**మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**
**సిమెంట్ ట్యాంకర్ డీసీఎం ఢీ**

**మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఈదుల గూడలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సిమెంట్ ట్యాంకర్ ని డీసీఎం లారీ ఢీకొట్టడంతో, డీసీఎం లో ఉన్న ముగ్గురు బీహార్ కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వన్ టౌన్ సీఐ నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం..... బీహార్ కి చెందిన సుజిత్ కుమార్, కిషన్, బీరు బాయ్, సంతోష్, సూరజ్ సికిందర్ లు శంషాబాద్ లోని ఓ టైల్స్ మార్ట్ లో కూలీ లు గా పని చేస్తున్నారు. వీరంతా టైల్స్ కొనుగోలు చేసిన చోట దిగుమతి చేస్తుంటారు.

గురువారం శంషాబాద్ షాప్ నుంచి ఏపీ లోని వినుకొండ కి డి సీ ఎమ్ లారిలో టైల్స్ ని దిగుమతి చేసేందుకు వెళ్తున్నారు. లారీ శుక్రవారం తెల్లవారు జామున మిర్యాలగూడలోని ఈదుల గూడ కి చేరుకొంది. ఈ క్రమంలో లారీ డ్రైవర్ సలీమ్ అజగ్రత్తగా అతి వేగంగా లారీ ని నడిపి ఎదురుగా వస్తున్న సిమెంట్ ట్యాంకర్ ని ఢీ కొట్టాడని బాధితుడు సంజయ్ కుమార్ పోలీస్ లకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమాదంలో వీరు, సంతోష్, సూరజ్ సికిందర్‌లు




2 లో..

# అభ్యర్థుల ఎంపికకు.. అభిప్రాయాల సేకరణ

**బలమైన అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**
**ఒక్కో వార్డుకు ఆరుగురు ఆశావాహుల ఎంపిక**
**క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తున్న కాంగ్రెస్**
**ఈనెల 16న తుది ఓటర్ జాబితా విడుదల**
**మున్సిపాలిటీ ఎన్నికలపై రాజకీయ పక్షాల ఫోకస్**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : మున్సిపాలిటీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. రాజకీయ పక్షాలు వార్డుల కౌన్సిలర్ల ఎంపికపై దృష్టి సారించాయి. ఈనెల 16న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని ప్రకటించటంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ఊపందుకుంది. ఇప్పటికే కొందరు మాజీ కౌన్సిలర్లు అధికార పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. మరికొందరు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో పలు పార్టీల నుండి మాజీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు అధికార పార్టీ వైపు మారుతున్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అధిష్టానము ఒక్కో వార్డుకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమైంది. అభ్యర్థుల ఎంపికకు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అభిప్రాయాన్ని సేకరించనున్నారు.**

క్షేత్రస్థాయిలో సర్వే చేయనున్నారు. ఒక్కో వార్డుకు ఆరుగురు ఆశావాహులను ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయమై చర్చించి నిర్ణయించారు. మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది.



2 లో..

## తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో

# రాజీ పడేది లేదు

### తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

**కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త:**
తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణం లో శుక్రవారం రూ.08 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ బి గెస్ట్ హౌస్ డివిజన్ కార్యాలయం,రూ 04 కోట్లతో నిర్మిస్తున్న కోర్టు భవనం ,రూ 5.10 కోట్లతో నిర్మిస్తున్న ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం పనుల పురోగతిని ఆయన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించి పనులు నాణ్యత తో నిర్మిస్తూ, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా నది నీటి పంపకాల్లో గత ప్రభుత్వం తెలంగాణ కు 34 (299 టి ఎం సి లు ), ఆంధ్రకు 66 (512 టి ఎం సి లు ) ఒప్పందం చేసుకోవటం వల్ల ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు నష్టపోయాయని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి కృష్ణ జలాలో 71 తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 లక్షల కోట్ల రూపాయల

## అభ్యర్థుల ఎంపికకు.. అభిప్రాయాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి..)

డివిజన్, వార్డు అభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు అధిష్టానం సూచించింది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపే పిసిసి అనుబంధం సంస్థలన్నింటికీ అధ్యక్షులు, ఇతర సభ్యులను నియమించడంతోపాటు కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీని కూడా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ చర్యలు తీసుకుంటుంది. గ్రామపంచాయతీ ఎన్నికలలో చాలాచోట్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు పోటీకి నిలిచారు. మున్సిపల్ ఎన్నికల్లో సదరు పరిస్థితి ఏర్పడకుండా ముందుగానే నాయకులతో చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చేలా చూడాలని పార్టీ అధిష్టానం జిల్లా స్థాయి కాంగ్రెస్ కమిటీలను ఆదేశించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలు ఉన్నాయి. నల్లగొండ నగర కార్పొరేషన్ గా ఏర్పడిన సంగతి తెలిసిందే. దీంతో ఆయా మున్సిపాలిటీల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు సమావేశాలు నిర్వహించి ఒక ఏకాభిప్రాయానికి వచ్చేలా కృషి చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పుర పోరులో కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరును తొలగించిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ మరింత ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్న భారాన్ని కూడా ప్రచారం చేయనున్నారు. ముఖ్యంగా అభ్యర్థుల ఎంపికలో తిరుగుబాటు అభ్యర్థులు లేకుండా ఒకరిని మాత్రమే వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసేలా చూడాలని అధిష్టానము ఎమ్మెల్యేలను, జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆదేశించింది. పార్టీ నాయకుల మధ్య విభేదాలు తలెత్తకుండా సమన్వయ పరిచి ఏకాభిప్రాయానికి తీసుకువచ్చి పుర పోరులో కాంగ్రెస్ ఆధిక్యతను చాటాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశించింది. దీంతో ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు అదే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో ఎంతోమంది చేరారు. దీంతో కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్ అనేది ఉత్పన్నం కాకుండా అందరిని సమన్వయపరిచి మెజార్టీ స్థానాల్లో గెలిచేందుకు కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. కోదాడ, హుజూర్నగర్ మున్సిపాలిటీల పరిధిలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. తుంగతుర్తి లో ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య నేతలతో సమావేశమై చర్చించారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు కూడా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ క్యాడర్ను మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కోదాడ తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, గాదరి కిషోర్ నియోజకవర్గం స్థాయిలో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలలో అధికార, పక్ష పార్టీల నాయకులు సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ క్యాడర్ను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో కూడా తలమునకలయ్యారు. బిజెపి జిల్లా కమిటీ సభ్యులు కూడా మున్సిపాలిటీల పరిధిలో సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరిస్తున్నారు. గెలుపు గుర్రాలపై ఆయా పార్టీల అధిష్టానాలు దృష్టి సారించాయి. పోటీ చేయాలనుకునే ఆశావాహుల సంఖ్య తీవ్రంగా ఉంది. ఇప్పటికే కొందరు తమకు టికెట్ ఇవ్వకపోతే రెబల్గా పోటీ చేస్తామని అంటుండడంతో వారిని సమన్వయపరిచే పనిలో పార్టీ నేతలు ఉన్నారు. రిజర్వేషన్లు తేలకపో డంతో సందిగ్ధత ఏర్పడింది. రిజర్వేషన్లపై వివిధ పార్టీల నేతల్లో చర్చ జరుగుతుంది. కొద్ది రోజుల్లో రిజర్వేషన్లు విషయంపై స్పష్టత రానుంది. కొందరు రిజర్వేషన్లు మారుతాయని మరికొందరు పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తారని అంటున్నారు. దీంతో స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు. ఆశావాహుల సంఖ్య అధికంగా ఉండడంతో అభ్యర్థుల ఎంపిక రాజకీయ పక్షాల అధిష్టానాలకు తలనొప్పిగా మారింది. బుజ్జగింపుల పర్వం ప్రారంభించక తప్పడం లేదు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీల ఓటర్ జాబితాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఈనెల 4 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. మున్సిపాలిటీ పరిధిలో జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించి చర్చించారు. మున్సిపాలిటీ వార్డులలో ఓటర్ల నమోదులో చోటు చేసుకున్న పొరపాట్లపై ఫిర్యాదులను కూడా స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారు. తప్పులన్నిటిని సవరిస్తామని ఆయా జిల్లాల కలెక్టర్లు పేర్కొన్నారు. ఈనెల 16న మున్సిపాలిటీ ల ఓటరు తుది జాబితాను ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. పోలింగ్ స్టేషన్ల వారీగా తుది జాబితాలను విడుదల చేస్తారు. ఈనెల 12న మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈనెల 13న పోలింగ్ స్టేషన్ల వారీగా ముసాయిదా జాబితాను ప్రచురించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 16న పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఫోటోతో కూడిన తుది జాబితాలను విడుదల చేయనున్నారు.

## తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదు

(మొదటి పేజీ తరువాయి..)

బడ్జెట్లో నీటి పారుదల రంగానికి 1.83 లక్షల కోట్ల కేటాయించినప్పటికి కృష్ణా నది పై తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెం పాడు,కొడంగల్ నారాయణపేట, డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ లు పూర్తి చేయలేదని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్ట్ లు వేగవంతం గా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే మూడు సంవత్సరాల్లో కృష్ణా నదిపై నిర్మాణం లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు.

గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల నష్టపోయిన కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ కు దక్కాలసిన వాటా లో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని, వాటా కోసం సుప్రీం కోర్ట్, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం, నది ట్రెబ్యూనల్స్ ముందు బలమైన వాదనలు వినిపించి సాధిస్తామన్నారు. కోదాడ నియోజకవర్గం లో నిర్మిస్తున్న రెడ్ల కుంట లిఫ్ట్ ఇరిగేషన్, శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు వేగవంతంగా పూర్తి చేయాలని, పాలేరు వాగుపై చెక్ డాం, పాలవరం లిఫ్ట్ ఇరిగేషన్ కు, నడిగూడెంలోని చౌదరి చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని, చిలుకూరు వద్ద ముత్యాల బ్రాంచ్ కెనాల్ పై డబుల్ బ్రిడ్జ్,పాలే అన్నారంలో బ్రిడ్జ్ పనులు త్వరగా ప్రారంభించి ఎండాకాలం చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాల ని ఆర్డిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు,ఎస్ ఈ లు నాగభూషణం శివతేజ, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్డీవోలు సూర్యనారాయణ, వేణుమాధవ్, తహసిల్దార్ వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

అక్కడికి అక్కడే మృతి చెందగా సుజిత్ కుమార్, కిషన్, సికిందర్ లు గాయపడ్డారు. సంఘటన స్థలాన్ని మిర్యాలగూడ డీ ఎస్పీ రాజశేఖర్ రాజు సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి క్షత గాత్రులను పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు సంజయ్ కుమార్ పిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ నాగభూషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## హోటల్లు, దాబాలు, ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత అధికారులు జిల్లాలోని అన్ని పాఠశాలలు,హాస్టళ్ళు, అంగన్వాడి కేంద్రాలు ,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల నుండి ఆహార శాంపిల్లు సేకరించాలని ఆదేశించారు. కాంట్రాక్టు కాటరింగ్ ఉన్న ప్రతి సంస్థ నుండి ప్రతినెల ఒకసారైనా శాంపిల్లు సేకరించాలని ,ఆహార నాణ్యత ,పౌష్టికాహార విలువలను తనిఖీ చేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా కల్తీ ఆహారం అమ్ముతున్నట్లయితే కేసులు నమోదు చేయాలని చెప్పారు. ప్రజలు కల్తీ ఆహారం వల్ల అనారోగ్యం పాలు కాకుండా ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అలాగే అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్సులు జారీ చేయాలని,మే చివరి నాటికి జిల్లాలోని అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికెట్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ ధ్రువపత్రం జారీ విషయమై ఎంఈఓ లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల తో సమావేశం నిర్వహించి దరఖాస్తు, శిక్షణ ఇవ్వాలని, కాంప్లెక్స్ హెచ్ఎంలు హెడ్మాస్టర్లకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే రహదారి 65 జాతీయ రహదారిపై ఉన్న హోటల్లు ,దాబాలను ఆకస్మిక తనికీలు, దాడులు నిర్వహించి ఆహారాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఇదివరకు కేసులు నమోదు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని, పాఠశాలల్లో ఆహార వస్తువుల భద్రత, నిలువ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, ఏరియా ఆసుపత్రుల లో, సంబంధిత సూపరింటిండెంట్లు, అందరితో కలిపి నెలకు ఒకసారి విధిగా సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా జైలులో సైతం ఎఫ్ ఎస్ ఐ లైసెన్స్ ఇవ్వాలని అన్నారు. సంక్రాంతి ని దృష్టిలో ఉంచుకొని 65వ జాతీయ రహదారిపై హోటల్లు, దాబాలలో నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసే విధంగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.స్తినివాస్, అదనపు ఎస్పీ రమేష్,అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# భూభారతిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**బీబీనగర్, జనవర్ 9 ప్రభాతవార్త**

భూభారతిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి పెండింగ్ దరఖాస్తుపై రెవెన్యూ, అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలంలోని ఒక్కో గ్రామం వారిగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను ఎలా పరిష్కరించాలని విషయాలపై కలెక్టర్ హనుమంతరావు




మార్గనిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలన్నారు. అర్జీలను తిరస్కరించినట్లయితే అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. చిన్నచిన్న కారణాలతో అర్జీలను తిరస్కరించకూడదని, అర్హులైన వారికి యాజమాన్య హక్కులు ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఇలాంటి ఒత్తిడికి లోను కాకుండా పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ కేసులతో పెరుగుతున్న కేసుల భారం

**హుజూర్ నగర్ క్రైమ్ ,జనవరి 9,ప్రభాతవార్త :**



సమాజంలో ఎవరైనా మైనర్లు మత్తు పదార్ధాలు వినియోగిస్తున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే మండల న్యాయ సేవ అధికార సంస్థ అధికారులకు, పోలీసులకు గాని తెలియపరచాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ తెలిపారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో ఆటో వర్కర్స్ తో జరిపిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆటో వర్కర్స్ ను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పోలీసులు కోర్టుకు పంపుతున్న కేసులలో యాక్సిడెంట్ కేసులు, మాదకద్రవ్యాల వినియోగం కేసులు అధికంగా ఉంటున్నాయని వాటితో కోర్టులలో పెండింగ్ కేసుల భారం రోజురోజుకు పెరుగుతోందని అదనపు జూనియర్ సివిల్ జడ్జి అన్నారు. మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ యాక్సిడెంట్లు చేస్తే వారితో పాటుగా వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు అవుతాయని ఆ కేసులలో 10 వేల రూపాయల జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా విధించటం జరుగుతుందని న్యాయమూర్తి వివరించారు. ఎవరైనా బాలలు మాదకద్రవ్యాల వినియోగానికి బానిసలైనట్లు గా ఎవరి దృష్టికి వచ్చినా వెంటనే మండల న్యాయ సేవ అధికార సంస్థ అధికారులకు లేదా పోలీసులకు తెలియపరచినట్లయితే వారిని రిహాబీటేషన్ సెంటర్ కు పంపి కౌన్సిలింగ్ ఇప్పించి ఆ వ్యసనం నుండి వారిని కాపాడడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమ నిబంధనలు పాటించాలని అలాగే మాదకద్రవ్యాల నిర్మూలనకు విశేష కృషి జరపాలని ఆమె పిలుపునిచ్చారు. బైకు నడుపుతున్న యువకులు గొప్పలకు పోయి తిప్పలు పడవద్దని న్యాయమూర్తి హితవు పలికారు. మాదకద్రవ్యాల కేసులలో ముద్దాయిగా మారితే ఆ యువకుడి బంగారు భవిష్యత్తు సర్వనాశనం కావటంతో పాటుగా జైలు జీవితాన్ని గడపవలసి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు మాట్లాడుతూ గంజాయి విక్రేతలపై ఇప్పటికే 4 కేసులు నమోదు చేసి 30 మందిని జైలుకు పంపామని వారిలో ముగ్గురిని రిహాబీటేషన్ సెంటర్ కి పంపించామని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, భూక్య నాగేష్ రాథోడ్, జక్కుల వీరయ్య, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, జుట్టుకొండ సంధ్య, సుంకరి ప్రదీప్తి, రామారావు, అడవి రాముడు, పాలేటి శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వరరావు, వెంకటేష్ నాయక్, దాసరి మోహన్, రమణారెడ్డి, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పోలీసులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ నోరు అదుపులో పెట్టుకో లేకుంటే బుద్ధి చెబుతాం

### రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డిలపై కేటిఆర్ వ్యాఖ్యలపై మండి పడ్డ యూత్ కాంగ్రెస్ కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 09, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నోరు అదు పులో పెట్టుకోవాలని అవాకులు చవాకులు పేలితే తగిన బుద్ధి చెప్తామని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కలకు మహేష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి లపై కే టి ఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ ఆధ్వ ర్యం లో ఇందిరా చౌక్ సెంటర్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ పది సంవ త్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగ యువత కు ఇచ్చిన హామీలు నెరవేర్చకుం డా అధికారం పోయాక తమ ఉనికిని కాపాడుకునేందుకు లోక్ సభ పతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల పై అభ్యంతరకర మాటలు మాట్లాడుతు ఉనికిని కాపాడుకు నే ప్రయత్నం చేస్తున్నారని విమ ర్శించారు ఇలాంటి వ్యాఖ్యలు పునరావృ త్తం అయితే యూత్ కాంగ్రెస్ ఆగ్రహాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహ రించుకుని రాహుల్ గాంధీ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ల కి బేషరతుగా క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, ఆవుల హరి కృష్ణ, రాము, అశోక్, కందుల వినోద్, చెన్నగాని జగన్ మోహన్, నకిరేకంటి సతీష్, వీసాల నాగరాజు, బెల్లంకొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త**



**జనవరి 09** నార్కెట్పల్లి మండలంలోని ఎల్లారెడ్డి గూడ గ్రామంలో ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో నూతనంగా కొలువుతీరిన ఎల్లారెడ్డి గూడ పాలక పక్షానికి సత్కార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమాలలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఎల్లారెడ్డిగూడెం ప్రిన్సిపల్ హిమజా ఆధ్వర్యంలో సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి, ఉపసర్పంచ్ వడ్డే అండమ్మ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, చిక్కుల లింగస్వామి, మాధగోని అశోక్, చిక్కుళ్ళ శంకరయ్య,వడ్డే అండమ్మ,వడ్డేపల్లి నిర్మల నాగేష్,నంద్యాల మంజుల మధుసూదన్ రెడ్డి,దండు సరస్వతీ నాగరాజ్, సుర ఆంజనేయులు,దండు సుమలత రవి,మేడి రమేష్, మేడి నవీన్,మేడి వాసుదేవ్ లను ఘనంగాసన్మానించారు.వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, సంక్రాంతి పండుగ ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు.సంకురాత్రి సంబరాలలో భాగంగా గాలిపటాలను ఎగురవేశారు.అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అన్ని వసతులను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డిల సహకారంతో పాఠశాలకు కావాల్సిన అన్ని వసతులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హిస్టరీ అండ్ టూరిజం విభాగాన్ని అభివృద్ధి పరచడానికి అవగాహన ఒప్పందం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 09** హిస్టరీ అండ్ టూరిజం విద్యార్థులకు పరిశోధనలో మంచి అవకాశాలు లభించేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ విభాగం హైదరాబాద్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్గొండ మధ్య అవగాహన ఒప్పందం ( ఎం ఓ యు ) చేశారు. ఈ అవగాహన ఒప్పందంపై తెలంగాణ హెరిటేజ్ విభాగం తరఫున డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి , మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తరఫున రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలువాల రవి సంతకాలు చేసి పరస్పరం పత్రాలు పంచుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా హిస్టరీ అండ్ టూరిజం విద్యార్థులకు, హెరిటేజ్ పరిశోధనలు, విద్యా కార్యక్రమాలు, సెమినార్లు, టూరిస్ట్ గైడ్ ట్రైనింగ్ లు , శిక్షణా శిబిరాలు, అకడమిక్ సహకారం చారిత్రక స్థలాల పరిశోధన మరియు పురావస్తు త్రవ్వకాలు మరింత బలోపేతం కానున్నాయని డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి తెలిపారు. ఈ ఒప్పందం విద్యార్థులు, పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీడీ డా. పి. నాగరాజు, ఏడీ మల్లు నాయక్, సూపరింటెండెంట్ రాజు, అధ్యాపకులు డా. పనస రామకృష్ణ, డా. మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రత్యేక్ష అధ్యయనం విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి తోడ్పడుతుంది

**నేరేడుచర్ల, జనవరి 9 : ప్రభాత వార్త:**



ప్రత్యేక్ష అధ్యయన సందర్శన ద్వారా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పడుతుందనినేరేడుచర్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టుమధు అన్నారు. ప్రత్యేక్ష అధ్యయన సందర్శనలో భాగంగా వికారాబాద్, హైదరాబాద్ లోని పలు పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపించినట్లు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ప్రత్యక్ష అధ్యయన సందర్శన ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెంపొతుందని అన్నారు. పీఎంశ్రీ ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఒక చక్కని అవకాశం ఎక్స్ జర్ విజిట్ అని విద్యార్థులు సద్వినియోగంచేసుకోని ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. రెండు రోజుల పాటు విద్యార్థులకు వికరాబాద్ లోని అనంతగిరి కొండలు, మూసీనది జన్మస్థతం, హైదరాబాదులోని చార్మినార్, గోల్కొండ కోట, నెహ్రూ జూ పార్క్, గండిపేట, దుర్గం చెరువులు, కేబుల్ బ్రిడ్జి, ఐటీ కంపెనీ ప్రాంతాలను రెండు రోజుల పాటు సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, రషీద్ఖాన్, జానకిరాములు, జానయ్య, మాధవి, యాధగిరి, రామ్మూర్తి, శ్రీనివాస రెడ్డి, వినోద్కుమార్, సరస్వతి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 9, ప్రభాత వార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లను అడగాలని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అన్నారు.శుక్రవారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పా టు చేసిన పత్రిక సమావేశంలో అయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 2 సం.రాలు పూర్త యిన ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమ య్యారని విమర్శించారు. పట్టణంలో అర్హులైన పేద ప్రజల కు ఇండ్లను కేటాయించి పారద ర్శకంగా నడుచుకోవాలన్నారు. మోడల్ కాలనీ ఇండ్లు పేరు చెప్పి ఎలక్షన్ లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్ని స్తున్నారని విమర్శించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల పూడి ఉమామహేశ్వరరావు, నాయకు లు కుందూరు కోటిరెడ్డి గుండా గోపి, పులి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 09**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గానూ 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కట్టంగూర్ గురుకుల ప్రిన్సిపాల్ కె. శమంతకమణి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 21వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త:**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా సర్పంచ్ దున్న శ్రీనివాస్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గురుకుల పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. గురుకుల విద్యను ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో నడిగూడెం గురుకుల పాఠశాలకు మంచి పేరు ఉందని, పేరు ప్రతిష్టలు మరింత పెంచేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నడిగూడెం గురుకుల పాఠశాలలో సీట్లు సాధించేందుకు విద్యార్థులు పోటీలు పడుతున్నారని అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నందున 100 ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. గురుకుల పాఠశాలను డిగ్రీ కళాశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అప్ గ్రేడ్ చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి పాఠశాల నివేదిక చదివి వినిపించారు. ఎంతోమంది విద్యార్థులు చదువులో, క్రీడల్లో



విజయాలను సాధించి జిల్లా, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగవరపు రాము, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు సుహాసిని, ఉపాధ్యక్షులు రవి, కోశాధికారి స్వాతి, మహిళా ప్రతినిధి గణిత సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో బాలికలకు ప్యాడ్స్ ,పెన్నులు పంపిణీ

**నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త :**

పోలీస్ స్టేషన్ల తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ నరసింహ నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనికి చేసి పోలీస్ స్టేషన్ రికార్డ్స్, స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. నిరంతరము ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమమైన పోలీసు సేవలు అందించాలని అన్నారు, ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ఉంటూ వారికి భరోసా కల్పించాలి అని సూచించారు. పిటిషన్ మెన్స్మెంట్ సిస్టం పటిష్టంగా పని చేయాలని, అంతర్జాల నమోదు చేయాలి అన్నారు. మండల పరిధిలో అక్రమరవాణా, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలి అన్నారు, సంక్రాంతి పండుగ వేళ ఎలాంటి గొడవలు జరగకుండా నిఘా ఉంచాలి. పండుగ కోడి పంధాలు, పేకాట పందాలు నిర్వహించకుండా చూడాలని ఆదేశించారు.



అదేవిధంగా నడిగూడెం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎస్పీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి 10వ తరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఏకాగ్రత శ్రద్ధ చూపాలని ఈ నేపథ్యంలోఎక్కువగా నేర్చుకోవచ్చని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని గొప్ప లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలని అన్నారు. పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, ఎంగ్ ఇండియా స్కూల్స్ స్థాపించి వసతితో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నదని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రింది తరగతుల్లో కష్ట పడి చదువుతే పై తరగతుల్లో బాగా రాణించవచ్చు అన్నారు. చెడు అలవాట్లకు, ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తును కోల్పోవద్దు అని అన్నారు. ఎఫ్.ఐ.ఆర్ గురించి, డయల్ 100 గురించి, చట్టాల అమలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐ అజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు పోలీసు శాఖ అండగా ఉంటుంది

**మునగాల, జనవరి 9, ప్రభాతవార్త :**

అధైర్యపడవద్దని పోలీస్ శాఖ అండగా ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. మండల పరిధిలోని నారాయణ గూడెంలో ఘర్షణల నేపథ్యంలో గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు పోలీస్ భరోసా కల్పించారు. ఘర్షణ వాతావరణానికి పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో నారాయణగూడెం గ్రామంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ వర్గం పై జరిగిన దాడి ఘటనకు సంబంధించిన బాధితుల ఇండ్ల కు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించినట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బలమైన కేసు నమోదు చేశామని దీనిలో 11 మంది నిందితులను చేర్చామని ఈ కేసును పారదర్శకంగా వేగంగా దర్యాప్తు చేసి త్వరితగతిన వారి పై చట్టపరమైన శిక్షలు అమలయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం చాలా శక్తివంతమైనది చట్టంపై నమ్మకం ఉంచాలి అని కోరారు. గ్రామంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో పూర్తిస్థాయి నిగా ఉంచామని ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. చట్టంపై నమ్మకంతో ఉండాలని కోరారు, ఎదురుదాడికి పాల్పడి కేసులపాలు కావద్దని సూచించారు. గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ధైర్యంగా రోజువారీ పనులు చేసుకోవాలి అని తెలిపారు. గ్రామం లో కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, నిరంతర



పెట్రోలింగ్ చేయాలని స్థానిక ఎస్ఐ, సిఐ లకు సూచనలు జారీ చేశారు. నిదితులను 5 లక్షల రూపాయలకు బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, వృద్ధుల రక్షణలో పోలీసు వేగంగా స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంతరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

**మునగాల, జనవరి 9, ప్రభాతవార్త**

:మునగాల పరగాన సిపిఎం సీనియర్ నాయకులు ఉప్పుల కాంతారెడ్డి కమ్యూనిస్టు పార్టీకి అందించిన సేవలు మరువలేనివని పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్,కిన్నెర వెంకన్న అన్నారు. శుక్రవారం ప్లై ఓవర్ బ్రిడ్జి లో కాంతారెడ్డి మూడవ వర్ధంతి సభను నిర్వహించారు. తుదిశ్వాస విడిచే వరకు పార్టీ ప్రజాసంఘాల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. మునగాల పరగణాలో కమ్యూనిష్టు పార్టీ చరిత్రను అజేయంగా నిలిపారని గుర్తు చేశారు. సుమారు ఆరు దశాబ్దాల పాటు పార్టీకి అంకితమై పనిచేశారని, ఎన్ని నిర్బంధాలు ఎదురైనప్పటికి వెనక్కి తిరగకుండా ధైర్యంతో ఎత్తిన పార్టీజండాను దించకుండా ముందుకు సాగారని గుర్తుచేశారు. పార్టీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులుగా, రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా, పార్టీ కోదాడ డివిజన్ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారని చెప్పారు, పది సంవత్సరాల పాటు మునగాల సర్పంచ్ గా, ఇరవై సంవత్సరాలు మునగాల సింగిల్ విండో చైర్మన్ గా, ఐదు దశాబ్దాల పాటు మునగాల లిఫ్టు చైర్మెన్ గా పని చేసి ఉమ్మడి జిల్లాలో అన్ని పార్టీల వారికి సుపరిచితులుగా వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయ కులు మునగాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు ఉడుం కృష్ణ, సిపిఐ నాయకులు సిహెచ్ సీతారాం, మునగాల గ్రామ ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డు మెంబర్లు దేవరం శ్రీనివాస రెడ్డి, వల్లోజు వసంత కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జి శివ, ఎం యశ్వంత్, ముస్తఫా, సిపిఎం పార్టీ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, ఇటికాల వెంకయ్య, గడ్డం వెంకన్న, గడ్డం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజులు నిర్వహించే భోగి మకర సంక్రాంతి కనుమ పండుగ విశిష్ట విశిష్టతలను విద్యార్థులకు అర్థమయ్యేలా శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి. చిన్నారులకు సామూహికంగా భోగి పండ్లు పోశారు. పల్లె వాతావరణ కల్పించేలా గుడిస ఎడ్లబండి పంటలు ఇంటికి చేరే రైతన్న ఉత్సాహం భోగిమంటలు హరిదాసు గోదాదేవి శ్రీనివాసుడు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పండుగల విశిష్టతలను విద్యార్థులకు తెలియపరిచేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించినట్టు పాఠశాల కరస్పాండెంట్ బుస మహేష్, ప్రిన్సిపాల్ బుస్సా సులోచన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు రాంబాబు లక్ష్మీ మల్లిక రజియా స్వప్న నాగమణి శిరీష వీర కుమారి సాజిదా భవాని విజయ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయనాయక్ పోటీలను ప్రారంభించారు, అదేవిధంగా సిరిపురం ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థులు ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, జ్యోతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త**

:గ్రామాన్ని అభివృద్ధి చేసే విషయంలో గ్రామ ప్రజలందరూ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం గ్రామంలోని వైకుంఠధామంలో పెరిగిన కంపచెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకుంఠధామంలో కావలసిన కనీస అవసరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తికి స్పందించి దాతలుగా ముందుకు వచ్చిన దివ్వెల శ్రీనివాసరావు, కొండా దుర్గారావు, మన్నెం నిరంజన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్న లింగయ్య, దున్న మనీషా ప్రదీప్, పోలెబోయిన విజయ నాగరాజు, మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, కాసాని శైలజ సతీష్, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, గ్రామస్తులు పందిరి వెంకటరెడ్డి, వేపూరి సుదీర్, గుండు చిన్న శ్రీను, యలక రామిరెడ్డి, గుండు విజయ రామారావు, పాతకోట్ల రాము, శ్రీరాముల శ్రీనివాస్, దున్నా రాజు, బీరవల్లి తరుణ్ రెడ్డి, యలక సంజీవరెడ్డి, బోళ్ల సీతారామరెడ్డి, మేర దనయ్య, తంగేళ్ల లింగయ్య, రెడ్డిపల్లి రామకృష్ణ, నరహరి, రెడ్డిపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.**

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అభివృద్ధి నిర్మాణ పనులు మరియు మరమ్మతుల పనులు కొరకు శుక్రవారం నాడు శంకుస్థాపన చేశారు ముందుగా మార్కెట్ అవసరాలు నిమిత్తం నీటి కోసం రెండు బోర్లను ప్రారంభించారు పది లక్షల తో రెండు బోర్లు పైపులైన్లు మార్కెట్లో ఏర్పాటు చేయడం కోసం చేశారు. నూతన మరుగుదొడ్ల నిర్మాణం 56 లక్షలతో ఏర్పాటు చేశారు20 లక్షలతో రెండు మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం ఏర్పాటు చేశారు. 74 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం త్వరలోనే చేపట్టనున్నారు. 13 లక్షలతో గోదాములు మరియు వాటర్ ప్లాంట్ రూమ్ రూఫ్ మరమ్మత్తులు చేయనున్నారు. 15 లక్షలతో కార్యాలయం మరమత్తులు మరి రిపేరులు త్వరలోనే చేయనున్నారు. ఆరు లక్షల 50 వేల తో వేబిడ్జ్ మరమత్తులు చేస్తామని చెప్పారు మొత్తం ఒక కోటి 94 లక్షల 50 వేల రూపాయలు మార్కెట్ అభివృద్ధికి ఇతర పనుల కోసం మంజూరయ్యాయని త్వరలోనే ఈ పనులన్నీ పూర్తి చేయనున్నామని ఆయన అన్నారు. ముందుగా మార్కెట్లో ప్రతి అవసరానికి నీరు చాలా ముఖ్యమని



రెండు బోర్లు వేసి మార్కెట్లో నీటి ఎద్దడి లేకుండా ఉండడం కోసం ఈ కార్యక్రమం ముందుగా ప్రారంభించామని త్వరలోనే వీటన్నింటిని పూర్తి చేస్తామని ఆయన చెప్పారు ముఖ్యమంత్రి సహకారంతో మార్కెట్లో రైతులకు ఎలాంటి కష్టం లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు ప్రతి రైతు పచ్చగా ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ కార్యవర్గ సభ్యులు రాపాక సోమేష్, చెరకు వేణుగోపాల్, కందెం అంజయ్య, దొడ్డ రమేష్, గుంగులోతు రాములు, జంపాల రవీందర్, బైరబోయిన సైదులు, మహమ్మద్ హఫీజ్, సంకెపెల్లి నర్సింహా రెడ్డి దామెర కృష్ణమూర్తి మార్కెట్ కార్యదర్శి సురేష్ కుమార్ సూపర్వైజర్ అనిల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ కార్యనిర్వాణాధికా అధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య పత్తి పురం సుధాకర్ వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**.తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును 11వ వార్డు ఇన్చార్జి ఎల్సోజ్ నవీన్ చారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు సాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి మండల పార్టీ అధ్యక్షులు నరేష్, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, , గాదర బోయిన ఉప్పలయ్య, గాదరాబోయిన లింగయ్య,బెతూ సోమయ్య, మోహన్, కడెం మల్లయ్య, రామచంద్రారెడ్డి, వేల్పుల కిరణ్, బేతు లింగయ్య గాదరబోయిన కుమార్, బేతు విజయ్, మమ్మద్ అమీర్ ఖాన్,యాంగోజు మహేందర్, మాజీ కౌన్సిలర్లు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో దొంగరోట్ల చలామణి

**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలో దొంగల నోట్ల చలామణి జోరుగా సాగుతుంది తిరుమలగిరి మండల కేంద్రంలో వారాంతపు సంత ప్రతి బుధవారం నిర్వహిస్తారు ఆరోజు ప్రతి హోటల్స్ కిరాణం షాపులలో రద్దీగా ఉంటాయి దొంగ నోట్లు చాలామంది చేసే వ్యక్తులు ఆరోజు అదులుగా చూసుకొని హోటల్స్ లలో మరియు కిరాణా షాపులలో దొంగనోట్ల చలామణి చేస్తున్నారని పలువురు వ్యాపారులు చెప్తున్నారు ఇక్కడ పోలీసుల నిగా ఏమాత్రం లేకపోవడంతో ఇష్టం వచ్చినట్లు దొంగ నోట్లు చలామణి చేస్తున్నారని మండల కేంద్రంలోని వ్యాపారస్తులు చెబుతున్నారు గతంలో వారాంతపు సంతలో ఇలాంటి వీరికి వచ్చినప్పటికీ పోలీసు వారు చూచి చూడనట్టు హెవారించాలని మున్సిపాలిటీ ప్రజలు చెప్తున్నారు ఇప్పటికైనా ఇలాంటి అపరిచితుల వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు మరియు వ్యాపారస్తులు అధికారులను కోరుతున్నారు.

## శిక్షణా కార్యక్రమాలతో పాటు క్షేత్ర ప్రదర్శన చేపట్టాలి

**త్రిపురారం,జనవరి 9. ప్రభాతవార్త:.**

రైతులకు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగంతో పాటు అవసరమైన మె లుకోవ లు నేర్పించేందుకు శిక్షణ కార్యక్రమాలతో పాటు క్షేత్ర ప్రదర్శనలు చేపట్టాలని ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 2026 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం పాలెం ఏ డిఆర్, ఆర్ ఏ ఆర్ సి డాక్టర్ ఎల్ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తలు అవసరమైన శిక్షణ, క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శాస్త్రవేత్తలు రాములమ్మ, హిమబిందులు సస్యరక్షణ ఉద్యానవన విభాగాలలో



రైతుల వద్ద ప్రదర్శించిన సాంకేతికత వివరాలను వివరించారు. అనంతరం అ తారి జోన్ 10శాస్త్రవేత్త డాక్టర్ రామాంజనేయరెడ్డి కృషి విజ్ఞాన కేంద్ర ం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. నాబార్డ్ జనరల్ మేనేజర్ వినయ్ కిసాన్ లోన్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత,సైదా నాయక్, దామరచర్ల సిడిపిఓ నూనె చంద్రకళ, పలువురు వ్యవసాయ అధికారులు ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సింహయ్య జయంతి వేడుకలు

**త్రిపురారం, జనవరి 9. ప్రభాతవార్త:.**

నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు దివంగత నోముల నర్సింహయ్య



70వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం బారాస గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే ద్యేయంగా సామాజిక న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బైరం కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, దస్తగిరి, కాంతారావు, ఖాసీం, ఆంజనేయులు తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**పెద్దవూర జనవరి 9 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ప్రచార జీపు జాతను నారి ఐలయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 8 నుండి 18 వరకు జీపు జాతల ద్వార గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన నల్లగొండలో



నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదయ్య, సిఐటియు జిల్లా నాయకులు ఎస్కె బషీర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవి నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, నాయకులు దోరేపల్లి మల్లయ్య,గజ్జల కృష్ణారెడ్డి, దుబ్బ ఏడుకొండలు,తరి రామకృష్ణ, ప్రభాకర్, మద్దుమ్ మొహిద్దిన్,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**పెద్దవూర జనవరి 9 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని చక్కగా ముగ్గులతో అలంకరించి బొమ్మల కొలువు కోడిపుంజులాట, గంగిరెద్దుల తోటి హరిదాసుల తోటి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించినది విద్యార్థులు ఉపాధ్యాయులు సాంప్రదాయమైన దుస్తులతో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల సూపర్వైజర్ ఆఫీసర్ రాజ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, ఎంఈఓ తరి రాము గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉపాధ్యాయులు కృష్ణయ్య, రమాదేవి, చంద్రమణి, చంద్రకళ, శ్రీనివాస్ రెడ్డి, జతిన్ బాబు, శివరాం, శంకర్, అనిల్, భాస్కర్, బాల్య, రూపా రెడ్డి, అలివేలు, రాములు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

**పెద్దవూర జనవరి 9 ప్రభాతవార్త**

ప్రభుత్వం పాడి రైతుల అభివృద్ధి కొరకు అందజేస్తున్నఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు వినియోగించుకోవాలని సర్పంచ్ ఈసం రమేష్, జిల్లా పశు కణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి యం. రాజశేఖర్ అన్నారు శుక్రవారం మండలంలోని సంగారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులలో ఎక్కువ కాలం కట్టకుండా ఉన్న పశువులకు చికిత్సలు, దూడలకు నట్టల నివారణ మందులను, జబ్బు చేసిన పశువులకు వైద్యాన్ని అందించడంతోపాటు పశువులలో వచ్చే గర్భవత సమస్యల పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో 50 గేదెలకు,10 ఆవులకు చికిత్స అందించడంతోపాటు 100 దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి నులక



నాగార్జున్ రెడ్డి అనుమల గోపాలమిత్ర సూపర్వైజర్ సిహెచ్ రవికిరణ్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీధర్, ఉప సర్పంచ్ ఇంద్రకంటి సైదులు, గోపాలమిత్ర గాలి లింగారెడ్డి, పాడి రైతులు ఆంజనేయులు, లింగారెడ్డి, సాయిలు, హరీష్ రెడ్డి, అంజి, వెంకన్న, కోటేష్, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు సరికావు...

**చింతపల్లి,జనవరి9,ప్రభాతవార్త:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ శుక్రవారం ఒకప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నత హోదాల్లో ఉన్న నాయకులపై బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.గత రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని రాకేష్ స్పష్టం చేశారు. రైతులు,యువత,మహిళలు, పేదల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తోందని తెలిపారు. అభివృద్ధిని చూడలేకనే కేటీఆర్ ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.రాజకీయ విమర్శలు హద్దులు దాటకూడదని,వ్యక్తిగత దూషణలకు తావులేకుండా ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన సూచించారు.కేటీఆర్ తమ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని

# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "నో హెల్మెట్ నో పెట్రోల్" బైక్ ర్యాలీ

**కొండమల్లేపల్లి,జనవరి9,ప్రభాతవార్త:** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష యంతో కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో "నో హెల్మెట్ నో పెట్రోల్ " నినాదంతో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీఐ నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ వాడకంవల్ల అనేక ప్రాణాలు రక్షి ంచబడతాయని,రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాల ముప్పు గణనీయంగా తగ్గుతుందని




తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే పెట్రోల్ బంకులలోకూడా హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పోయరని అన్నారు.ఎస్ఐ అజ్మీర రమేష్ మాట్లాడుతూ, నో హెల్మెట్ నో పెట్రోల్" నిబంధనను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో భద్రతపై బాధ్యత పెరుగుతుందని అన్నారు. యువత రోడ్డు భద్రతకు మాదిరిగా నిలవాలని,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి ప్రజల్లో మంచి స్పందన పొందింది.అలాగే లోకల్‌లో ఉన్న అన్ని పెట్రోల్ బంకులు చెక్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది,స్థానిక యువకులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను చాటారు.

# పేదోని భూమిపై దొరల దౌర్జన్యం కోర్టు ఆర్డర్ పేరుతో బెదిరింపులు

**అక్రమంగా పశువుల కొట్టం కూల్చివేత**
**పంచనామా రిపోర్ట్ ఇవ్వకుండా**
**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం**
**30 ఏళ్లుగా కబ్జాలో ఉన్న భూమిపై**
**దొరల దాడి**

మర్రిగూడ /జనవరి 09 ప్రభాతావార్త

అయ్యా దొర.. నీ కాళ్ల మొక్కుతా.. నా భూమిని లాక్కోకండి" అని ఒక పేదవాడు వేడుకున్నా, కనికరం లేని దొరల దౌర్జన్యం,



అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక నిరుపేద కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన సిరగోని లక్ష్మయ్య సుమారు 30 సంవత్సరాల క్రితం, కుంభం సుధాకర్ రెడ్డి వద్ద నుంచి మూడున్నర గుంటల భూమిని రూ.8,000లకు కొనుగోలు చేశాడు. ఆ ఒప్పంద పత్రాన్ని కుంభం సత్తిరెడ్డి రాసిచ్చినట్టు గ్రామస్తులు చెబుతున్నారు. అనంతరం ఆ భూమిని లక్ష్మయ్య తన అల్లుడు చాపల మల్లయ్యకు ఇచ్చాడు. అప్పటి నుంచి మల్లయ్య అదే భూమిలో పశువుల కొట్టం ఏర్పాటు చేసి, పశుపోషణతో పాటు కూలి నాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే తాజాగా కుంభం సదాశివారెడ్డి అకస్మాత్తుగా రంగప్రవేశం



చేసి, "ఈ భూమి నా పేరుపై పట్టా ఉంది.. ఇక్కడ అడుగు పెడితే చంపేస్తా" అంటూ మల్లయ్యను బెదిరించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. తన అన్న కొడుకు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, అలాగే మల్గిరెడ్డి గోపాల్ రెడ్డి, జగాల్ రెడ్డి, మునుగాల హంస అంతిరెడ్డిల సహకారంతో భూమి ఖాళీ చేయాలని ఒత్తిడి తెచ్చినట్టు బాధితులు తెలిపారు. "రూ.6 లక్షలు ఇస్తేనే ఇక్కడ ఉండనిస్తాం" అంటూ డబ్బులు డిమాండ్ చేయగా, పేదవాడైన మల్లయ్య ఇవ్వలేనని చెప్పడంతో దొరల బృందం ఆగ్రహానికి గురైంది. దీంతో జేసీబీతో దౌర్జన్యంగా పశువుల కొట్టాన్ని కూల్చివేశారు. అక్కడ ఉన్న పశుగ్రాసాన్ని తొక్కుతూ, "ఈ భూమిలోకి వస్తే పోలీస్ కేసులు పెట్టి జైల్లో వేస్తాం" అంటూ బూతులు తిట్టి బెదిరించారని బాధితులు వాపోతున్నారు. కోర్టు ఆర్డర్, పోలీస్ ప్రొటెక్షన్ పేరుతో భూమి చుట్టూ కంచెలు, బోర్డులు ఏర్పాటు చేసి, మల్లయ్య కుటుంబాన్ని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వేధింపులు తట్టుకోలేక చాపల మల్లయ్య దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడే స్థితికి చేరుకున్నారని గ్రామస్తులు తెలిపారు. విషయం గ్రామమంతా వ్యాపించడంతో ప్రజలు ఏకమై మల్లయ్యకు అండగా నిలబడ్డారు. "30 సంవత్సరాల క్రితం అమ్మిన భూమిని మళ్లీ ఇప్పుడు మా దేనంటూ గుంజుకోవడం ఘోరమైన అన్యాయం" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల డిమాండ్ మేరకు సర్వే నెంబర్ 410పై భూమి సర్వే నిర్వహించగా, డివిజనల్ మరియు మండల సర్వేయర్లు హద్దులు గుర్తించారు. అయితే కుంభం సదాశివారెడ్డి తెచ్చుకున్న కోర్టు ఆర్డర్‌కు, చాపల మల్లయ్య ఉన్న భూమికి ఎలాంటి సంబంధం లేదని తేలినా, ఇప్పటివరకు పంచనామా రిపోర్ట్ ఇవ్వకపోవడం




పలు అనుమానాలకు తావిస్తోంది. నిజాలు బయటపడతాయనే భయంతో దొరల బృందం అధికారులను కూడా బెదిరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ భూమి సర్కారి (పోరంబోకు) భూమి అని తహసీల్దార్ విచారణలో తేలినప్పటికీ, గతంలో ప్రభుత్వాన్ని మోసగించి అమాయకులకు అమ్మడం, ఇప్పుడు మళ్లీ అదే భూమిని గుంజుకోవడం ఎంతవరకు సబబు? అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "పేదోనికి అన్యాయం చేస్తే ఉసురు తాకుతుంది.. న్యాయమే చివరకు గెలుస్తుంది" అంటూ దామెర భీమనపల్లి గ్రామస్తులు దొరల అరాచకాలను ఎండగడుతు న్నారు. ఈ ఘటనపై తహసీల్దార్ రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్ఐ ఈ పేద కుటుంబానికి మానసిక, ఆర్థిక వేధింపులు చేసిన వారిపై కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు బాధితులు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు.

## రాంరెడ్డిపల్లి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

మర్రిగూడ జనవరి 09ప్రభాత వార్త

రాంరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శనివారం నుంచి వారం రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఉండటంతో, పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి ముందుగానే పండుగ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో పాఠశాల ముంగిళ్లను వర్ణశోభితంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ముఖ్యంగా 1వ తరగతి విద్యార్థిని ఐతగోని జెస్సిక హరిదాసు వేషధారణలో ఆకట్టుకొని అందరి చూపులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాటలు, నృత్యాలు, సంప్రదాయ వేషధారణలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో





పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాడిగ అంజయ్య, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మునుగోడు వార్త

## గీతా విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు.....




**చండూరు,జనవరి9,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో గల గీతా విద్యాలయంలో సంక్రాంతి




సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శనివారం నుండి తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించడం వలన ముందస్తు సంక్రాంతి సంబరాలలో గీతా విద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.సప్త వర్ణ శోభితమైన రంగులతో ముగ్గులు వేశారు . గంగిరెద్దులు,హరిదాసులు,పతంగులతో చిన్నారులు ఆనందంగా ఉల్లాసంగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ పోలోజు నరసింహచారి మాట్లాడుతూ దక్షి ణ భారతదేశంలో సంక్రాంతి పండుగ జరుపుకునే విధానం,సమాజానికి రైతులు చేసే సేవలను వివరించారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ ఎలా జరుపుకొంటారో తెలిపారు.చిన్నారులు పతంగులు ఎగరవేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని,ఇతరులకు ప్రమాదాలు కల్పించవద్దని ముఖ్య సూచనగా చెప్పి,పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.

**చింతపల్లి,జనవరి9,ప్రభాతవార్త:**



ఎ ో ీ స ్ ం అధికారులు,ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బందితో సహా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించడమే కాదు బెదిరింపులకు దిగినా,దాడులు చేసినా ఎంతటి ఎ ా ి స ా ు స ా ఉపేక్షి ంచేదిలేదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి హెచ్చరించారు.ఈనెల మూడో తారీఖున డయల్ 100 విధులు నిర్వహిస్తున్న చింతపల్లి పోలీసులతో మద్యం మత్తులో దురుసుగా ప్రవర్తించి పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను శుక్రవారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులను నమోదు చేసి,వారిపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామన్నారు.ఇలా ఒక్కసారి కేసు నమోదైతే వారి భవిష్యత్ అంధకారమయ్యే ప్రమాదం ఉందని స్పష్టంచేశారు.పాస్‌పోర్టు జారీకి,ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి ఇబ్బందులు వస్తాయన్నారు.క్షణికావేశంలో తప్పు చేసి జీవితాంతం కుమిలిపోవద్దని ఎస్ఐ సూచించారు.

# 100 కోట్ల మాసర్ ప్లాన్‌తో దేవాలయ అభివృద్ధి ప్రణాళిక





### ఎంపీ చామ ల 18 కోట్ల ఆదాయం ఉన్న దేవాలయం చెరువుగట్టు... ఎమ్మెల్యే వేముల...

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 09** ఈనెల 23 నుండి 30 వరకు నిర్వహించనున్న చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో బ్రహ్మోత్స వాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలకు హాజరయ్యే భక్తులను అంచనా వేసి అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు.బ్రహ్మోత్స వాల సందర్భంగా చెరువు గట్టు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ,కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు అన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్క రించేందుకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. చేరువుగట్టు దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, హైదరాబాద్ తో పాటు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, అంతేగాక భక్తులు నిద్ర చేయడం ఇక్కడ అలవాటుగా ఉందని, అందువల్ల భక్తులకు అవసరమైన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నరు. బ్రహ్మోత్స వాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, హయత్ నగర్ నుండి చెరువుగట్టు వరకు ప్రత్యేక బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ అధికారులతో కోరారు. అలాగే బ్రహ్మోత్స వాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రించాలని, మద్యం, మత్తు పదార్థాల వంటివి లేకుండా చూడాలని ,పార్కింగ్ లో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు ఎంపీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి. ఎమ్మెల్యే వేముల వీరేశం. కలెక్టర్ అడుగు చంద్రశేఖర్ ని ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి అవసరమైతే పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ దేవాలయానికి స్వయం సమృద్ధి ఉన్నందున భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాదగిరిగుట్ట తర్వాత అతిపెద్ద దేవాలయం చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం దక్షిణ కాశీగా పిలవ బడుతుంది అని అన్నారు. ప్రతి అమావాస్యకు 50 వేల వరకు భక్తులు ఇక్కడ నిద్ర చేస్తారని, ఏళ్ల తరబడి ఈ దేవాలయంలో బ్రహ్మోత్స వాలు నిర్వహించడం జరుగుతున్నదని, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఈ సంవత్స రపు బ్రహ్మోత్స వాలను విజయవంతం చేయాలని కోరారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వంద కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, వచ్చే నెలలో ఈ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్స రం దేవాలయం ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 23 నుండి జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి సమస్యలు రాకుండా బ్రహ్మోత్స వాలను విజయవంతం చేయాలన్నారు. సిసిటీవీలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు టై అప్ చేయాలని, గుట్టపైన, పార్కింగ్ వద్ద హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, కింది నుండి దేవాలయానికి వెళ్లే రహదారి ఇబ్బందు లు లేకుండా గుంతలు పూడ్చాలని అన్నారు. సమావేశం అనంతరం ఆయన అధి కారులతో మాట్లాడుతూ ఏడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్స వాలు పూర్తిగా విజయ వంతం చేసేందుకు రూట్ ప్లాన్ తయారు చేయాలని, భక్తులు పార్కింగ్ లో దిగినప్పటి నుండి దర్శనం చేసుకుని తిరిగి పార్కింగ్ కు వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ప్రణాళికలు రూపొందించాలని, గత సంవత్స రం డి.ఎస్.పి శివరాం రెడ్డి భద్రతా పరంగా కళ్యాణం అగ్నిగుండాలు ఘనంగా నిర్వహించారు అదేవిధంగా ఈ సంవత్స రం కూడా నిర్వహించాలని అన్నారు.ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాల సందర్భంగా 26 ఉదయం నిర్వహించే కల్యాణోత్స వం ఆరోజు ప్రముఖులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, తగినంత బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, కళ్యాణ ఉత్స వాన్ని తిలకించేందుకు భక్తులకు షామీనాలు, లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేయాలని ,వాలంటీర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నెల 21 లోగా పనులన్నిటిని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, దేవాలయ ఈవో మోహన్, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వ ర రావు,సర్పంచ్ కృష్ణ, ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు బ్రహ్మోత్స వాలలో వారి శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు వివరించారు.

## హెల్మెట్ల వినియోగంపై అవగాహన ఉండాలి

### డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ

**డిండి, జనవరి 9, ప్రభాతవార్త,** నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డిండి మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ లో ప్రజలకు డిండి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డ వారి ప్రాణాలను పరి రక్షించేందుకే జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ వినూత్నంగా నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీనిని ప్రతి వాహన దారుడు పాటించి సురక్షితంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమ ప్రాధాన్య అంశాలను ఎస్సై వివరించారు. పెట్రోల్ బంక్ సిబ్బందికి కూడా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి కచ్చితంగా పెట్రోలు పోయావద్దని ఆదేశించారు. ఒకవేళ వాహనదారులు ఎవరైనా హెల్మెట్ లేకుండా వచ్చి పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన మనిషి ప్రాణాలను



ప్రమాదాల బారిన పడకుండా నివారించేం దుకు ప్రతి ఏటా జనవరిలో రోడ్డు భద్రత వారోత్స వాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మన అందరి ప్రాణాల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ద్విచక్ర వాహన దారుడు సహకరించి ప్రమాదరహిత జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీ హుస్సే న్, హోంగార్డు శీను తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు...

### నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 09

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈరోజు వాసవి మరియు వనితా క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నార్కట్పల్లి సత్రం బడి లో నిర్వహించడం జరిగింది. డిస్టిక్ గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్, నకిరేకల్ క్లి3 గుండ నరేందర్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచి కంటి సంతోష్ కుమార్ అంజలి దుర్గ , కోశాధికారి పసునూరి సంపత్ కుమార్ సుమ ,కార్యదర్శి గర్రె వెంకన్న , కార్యదర్శి పల్లెర్ల నాగలక్ష్మి , పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానోత్స వం కందగట్ల శ్రీనివాస్ పద్మ గార్లు ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి పాల్గొన్నవారు దేవర్శెట్టి నారాయణ ,పాల్వాయి ప్రసాద్ , బిల్లాకంటి శ్రీకాంత్, బండారు రమేష్ ,మంచికంటి శ్రీనివాసులు ,రత్నావతి ఇరుకుల్ల సంపత్ ,పసునూరి అనూష పాల్గొనడం జరిగింది.






## జాతీయ రహదారి 65పై ఏర్పాట్లు పూర్తి

### కట్టంగూర్, జనవరి 9, ప్రభాతవార్త,



హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 పై శుక్రవారం స్థానిక ఎస్సై మునుగోటి రవీందర్, మండల తహశీల్దార్ పుష్పలత, ఎంపీడీవో పేరుమాళ్ళ జ్ఞాన ప్రకాశరావు తదితరులు నల్లగొండ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ప్రాంతంలో ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో భారీగా వాహనాలు హైదరాబాదు నుండి విజయవాడకు రాకపోకలు సాగించనున్న నేపథ్యంలో ఈ ఏర్పాట్లను చేశారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకే ఏర్పాట్లు చేసినట్టు ఎస్సై రవీందర్ వివరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీఓ స్వరూప రాణి, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

## సాందీపనిలో సంక్రాంతి సంబరాలు

### కట్టంగూర్, జనవరి 9, ప్రభాతవార్త,



మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పోగుల రాములు, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకట ప్రసాద్, రేణుక, ఆకాంక్ష, మంగ, శిరీష, విజయలక్ష్మి, శ్రీలేఖ, శ్రీలేఖ్య, పద్మ ఉన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన తెలుగు విద్యార్థులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 09** మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో స్నాతకొత్తర స్థాయిలో చదువుతున్న విద్యార్థులు మంద స్నేహిత, ధరంసోత్ లలితలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలోని క్లస్టర్ యూనివర్సిటీలో "21వ శతాబ్దపు మహిళల సాహిత్యం" సమాలోచన అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణ చేయడానికి ఎంపి కయ్యారు. మంద స్నేహిత ఖిసాహిత్య విమర్శలో స్త్రీలుఖి, లలిత గీతాంజలి రచించిన ఖిహస్బెండ్ స్టిచ్ కథలు స్త్రీవాద దృక్పథంఖి అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సదస్సులో స్నాతకోత్తర స్థాయి విద్యార్థులు ఎంపిక కావడాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అంజిరెడ్డి , తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కె అరుణ ప్రియ , తెలుగు ఆధ్యాపకులు డాక్టర్ మత్స్య గిరి ఆనంద్, డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సి అనిత కుమారి, సీనియర్ అధ్యాపకులు నరసింహా, అనిల్ కుమార్, తెలుగు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



# ఎన్జీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

### జాతీయ సదస్సులు విద్యార్థులు, అధ్యాపకుల్లో పరిశోధన దృష్టిని పెంపొందిస్థాయి ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్






**నల్గొండ టౌన్ జనవరి ౦౯, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆఫ్ లైన్ మరియు అన్ లైన్ లో రెండో రోజు పరిశోధన పత్రాలను ప్రెజెంటేషన్ చేశారు. వికసిత్ భారత్ 2047 వ్యూహాలు మరియు సవాళ్లు అనే అంశంపై ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. విజయ్ కుమార్ వారధి, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, గోల్డెన్ గేట్ యూనివర్సిటీ, శాన్ ఫ్రాన్సిస్కో (అమెరికా) మాట్లాడుతూ.. "వికసిత్ భారత్ ఉన్నత ఆదాయ దేశంగా మారేందుకు అవసరమైన నిర్మాణాత్మక వ్యూహాలు మరియు సంస్థాగత సవాళ్లు" అంశంపై ప్రాధాన్యత గల ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలంటే నిర్మాణాత్మక సంస్కరణలు, సంస్థాగత సామర్థ్యం, సమర్థవంతమైన పాలన, మానవ వనరుల అభివృద్ధి అత్యంత కీలకమని తెలిపారు. కేవలం సాంప్రదాయ ఆర్థిక వృద్ధి సరిపోదని, ప్రస్తుతం ఉన్న 8.2 వృద్ధితో పాటు టెక్నాలజీ ఆధారిత ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేస్తూ పరిశోధన-అభివృద్ధి మరియు నూతన ఆవిష్కరణలపై పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మధ్య ఆదాయ ఉచ్చును అధిగమించడమే దేశానికి ప్రధాన సవాలుగా ఉందని పేర్కొంటూ, ఇందుకు నైపుణ్యాభివృద్ధి, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు, మానవ మూలధనంలో దీర్ఘకాలిక పెట్టుబడులు అత్యావసరమన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్ గణాంకాలను ఉదహరిస్తూ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, టోటల్ ఫ్యాక్టర్ ప్రొడక్టివిటీ పెంపుదల ద్వారానే స్థిరమైన, సమగ్ర వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ.. నేషనల్ సెమినార్లు విద్యార్థుల, అధ్యాపకుల్లో పరిశోధనా దృష్టిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి నిపుణుల ఆలోచనలు విద్యార్థులకు భవిష్యత్ దిశానిర్దేశం చేస్తాయని పేర్కొంటూ, ఇలాంటి అకడమిక్ కార్యక్రమాలను కళాశాల మరింతగా ప్రోత్సహిస్తుందని అన్నారు. రెండో రోజు జాతీయ సదస్సు ను విజయవంతం చేసిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కు ధన్యవాదములు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా. జ్యోస్న, జాతీయ సదస్సు డైరెక్టర్ డా. మునుస్వామి, కన్వీనర్ డా. అదే మల్లేశం, డిప్యూటీ డైరెక్టర్ డా. బట్టు కిరీటం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ కోటయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ బత్తినీ నాగరాజు, డా. వై.వి. ప్రసన్న కుమార్, డా. అనిల్ అబ్రహం, డా. బొజ్జ అనిల్ కుమార్, డా. యస్. ఖరిముల్లా, వేణు ప్రసాద్, పి. సత్యనారాయణ, సోషల్ సైన్స్ విభాగ అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి ఘనసన్మానం

**కట్టంగూర్, జనవరి 9, ప్రభాతవార్త,**

మండల కేంద్రంలోని కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన ముక్కాముల శ్యామల శేఖర్ దంపతులను, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్ ను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్ని కట్టంగూర్ గ్రామంలో నిర్వహించనునట్లు తెలిపారు. ఈసందర్భంగా వార్డు సభ్యులు కల్లెం నాగేశ్వరరావు, ఏనుగు సైదులు, అయితగోని సైదులుగౌడ్, ఏకుల సుజాత సైదులు, శ్రీరామ సంధ్యావీరేశం, ముషం లావణ్యఉమేష్, బొమ్మ గాని మహేష్ గౌడ్, కానుగు శ్రీను, ఎరుకల శశిధర్, ఐతగోని సైదమ్మ,



మైనం ఉమా అంబేద్కర్, పురకల శ్రీనులతోపాటు పంచాయతీ కార్యదర్శి ఓడ్లకొండ అశోక్ గౌడ్ ను, పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు గౌడ్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు కడవేరు మల్లికార్జున్, మంగదుడ్ల శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకన్న, రాపోలు వెంకటేశ్వర్లు, గోషిక ఉమాపతి, శ్రీపాద రామకృష్ణ, బసవోజు వినోద్, చెరుకు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కాయ్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ 25 ముగింపు సమావేశం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హాజరు



**నల్గొండ రూరల్ జనవరి ౦౯, ప్రభాతవార్త:** క్రీడలు శారీరక మానసిక ధృఢత్వంతో పాటు ఓర్పును స్ఫూర్తిని ఇస్తాయని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు.నల్గొండ జిల్లా అన్నెపర్తి సమీపంలో ఉన్న 12వ పోలీస్ బటాలియన్ లో ఐదు రోజులపాటు నిర్వహించిన ఇంటర్ కాయ్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ 2025 ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పోలీసు ఒక ఉద్యోగం కాదని ,ఒక బాధ్యత అని అన్నారు. దైనందిన జీవితంలో ఎన్నో ఒత్తిడిలను ఎదుర్కొని ఉద్యోగాలు నిర్వహించే పోలీసులకు స్పోర్ట్స్ మీట్ నూతన ఉత్తేజాన్ని కల్పిస్తాయని అన్నారు .గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని తెలియజేస్తూ గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. పోలీసులు సమాజానికి మరింత సేవలందించాలని కోరారు.12వ బెటాలియన్ కమాండెంట్ వీరయ్య మాట్లాడుతూ 12వ బెటాలియన్ వివరాలను తెలియజేశారు.ఇన్చార్జి కమాండెంట్ ఆంజనేయ రెడ్డి,జిల్లా కలెక్టర్ సతీమణి,తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 9, ప్రభాత వార్త :**



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సాంప్రదాయబద్ధంగా దుస్తులు ధరించి భోగి మంటలు వేసి డూ.. డూ బసవన్నల ఆటలు, సాంప్రదాయ నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో పోసాని వెంకటర మణ, డీన్ ప్రేమ్ సాగర్, బిసి ప్రకాష్, ప్రిన్సిపల్ మురుగన్, నాగ మల్లేశ్వరి సంధ్య శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు




## ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్పంచ్ రామావత్ చిరంజీవి

**పెద్ద అడిశర్లపల్లి,09 జనవరి ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ సందర్భంగా అంగడిపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు అంగడిపేట సర్పంచ్ రామావత్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగడిపేట గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం గ్రామంలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురండి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోండి: సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి, 09 జనవరి ప్రభాత వార్త:**



పీఏ పల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి టీచర్ సరిత ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అన్నప్రాసన కార్యక్రమాని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు,ఈ సందర్భంగా సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. నన్ను ఆహ్వానించి అంగన్వాడి కేంద్రం అందించే పౌష్టికాహారాలను నా చేత పంపిణీ చేయించడం, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అంగన్వాడి సేవలు అద్భుతమని కొనియాడారు. అంగన్వాడి అందించే సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది, పిల్లలు, బాలింతలు సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరిత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## వేదాలు, ఉపనిషత్తులో పూర్తి చేసుకుని పట్టా పొందిన యువకుడు

### : కొత్తపల్లి సత్య వినయ్ ప్రసాద్




**పెద్ద అడిశర్లపల్లి,౦౯ జనవరి ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా పానగల్ శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో 8 సంవత్సరాలు శైవాగం, వేదాలును నేర్చుకొని ఉత్తీర్ణత సాధించిన పీఏపల్లి మండల కేంద్రానికి చెందిన యువకుడు కొత్తపల్లి సత్య వినయ్ ప్రసాద్ ఆలయాల్లో ప్రతిష్టలు పూజలు సంబంధించి నటువంటి శైవాగమం అనే విద్యను పూర్తి చేసుకుని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రిన్సిపాల్ కుప్ప శివసుబ్రహ్మణ్య ఆవధాని. చేతుల మీదగా ఉత్తీర్ణులు అయినటువంటి ప్రశంసా పత్రం తీసుకోవడం జరగండి

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**బీబీనగర్, జనవరి 9 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. అదే విధంగా పూర్తి చేసిన వెంటనే డబ్బులు మీ ఖాతాలో జమ అవుతాయన్నారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటి వరకు మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైస్. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు



## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఉపేందర్ రెడ్డి

**ఆత్మకూరు( ఎం ) జనవరి 9 ప్రభాతవార్త :**

రాయిపల్లి ఆర్ఎం రోడ్డు నుంచి తిమ్మాపురం ,సర్వేపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు రోడ్డులోని గుంతలు పూడ్చేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, రహదారి దుస్థితి కారణంగా రోజూ ప్రయాణించే వాహనదారులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా రోడ్డు మరమ్మతులు అత్యవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు (ఓబీసీ), కిసాన్ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, నాగం లక్ష్మారెడ్డి, గడ్డమీది ఆదినారాయణ, ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగం సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు,( ఎం ) జనవరి 9 ప్రభాతవార్త**

:శ్రీ గాయత్రి ఇన్ఫ్రా కాంక్రీట్ నూతన క్యాలెండర్‌ను హైదరాబాద్ మేడిపల్లి వద్ద ఉన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దగాని వెంకన్న, బత్తిని మహేష్, మస్కాపురం సంతోష్, దండు ప్రసన్న కుమార్, నిమ్మరెడ్డి అశోక్ రెడ్డి, మర్రి ప్రసాద్, వంగపల్లి ఎల్లేష్, దండు సురేష్, బత్తిని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ, శ్రీ గాయత్రి ఇన్ఫ్రా సంస్థ క్వాలిటీ కాంక్రీట్‌ను అత్యుత్తమ సేవలతో పాటు నిర్ణీత సమయంలో కస్టమర్లకు అందజేస్తుందన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**మోత్కూర్ జనవరి 9 ప్రభాతవార్త**

మోత్కూర్ రెవెన్యూ అధికారులు 650 కుటుంబాల ఇంటి నిర్మాణాలను విక్రయాలు చేయకుండా 650 సర్వే నెంబర్లు ఉన్న ప్లాట్లను అమ్ముకోకుండా కొనుక్కోకుండా బ్లాక్లిస్టులో పెట్టి తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మోత్కూర్లో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్లాట్లు చాలామంది నిరుపేదలు ఇంటి నిర్మాణాలు చేసుకున్నారు అవసరాల కోసం అమ్ముకునేవారు కానీ ప్రభుత్వం అట్టి విక్రయాలను జరగకుండా బ్లాక్ లిస్టులో పెట్టి పేద కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు కొన్ని సర్వే నెంబర్లలో కూడా క్రయవిక్రయాలు జరగకుండా రెవెన్యూ అధికారులు బ్లాక్లిస్టులో పెట్టడం ఎంతవరకు సమంజసమని, ఆయన విమర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండి న్యాయం జరిగేంతవరకు బీఆర్ఎస్ పక్షాన పోరాడుతామని తెలిపారు. మండల రెవెన్యూ అధికారులు తప్పుడు సమాచారం తో జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకొని తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 58, 59 జీవో ద్వారా ప్రభుత్వంలో నిర్మాణం చేసుకున్న ఇండ్లను కూడా అమ్ముకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలు గడిచిన రైతుబంధు ఒకేసారి వేశారని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సమయానికి రైతుబంధువేసి రైతులకు అండగా నిలబడిందని, రుణమాఫీలు చేస్తామని, పేద కుటుంబాలకు తుల బంగారం ఇస్తామని, దళిత బంధును 12 లక్షల పెంచుతామని, 2000 పెన్షన్ 4000 చేస్తామని ఎన్నో అబద్ద ప్రామిలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఆరోగ్యారెంటీలు అమలు చేయకపోగా గతంలో చేసిన సంక్షేమ పథకాలు కూడా కొనసాగించడం లేదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీపి రెడ్డి మేగా రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మోత్కూర్ అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కుమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ పార్టీ నాయకుడు జంగ శ్రీను మర్రి అనిల్ కుమార్ బయని పిచ్చయ్య డబ్బేటి శైలజ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తల సిద్ధం కండి

**మోత్కూర్ జనవరి 9 ప్రభాతవార్త**

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు జంగిళీ ను అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు బి ఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండి పార్టీని విజయవంతంగా నడిపించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ వైఫల్యాలు ఎండగడుతూ బి ఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాల్సిందిగా కోరారు. ముఖ్య కార్యకర్తలకు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీపి రెడ్డి మెగా రెడ్డి చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మోత్కూర్ అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సిహెచ్ సత్యం గౌడ్ మర్రి అనిల్ కుమార్ బయని పిచ్చయ్య డబ్బుటి శైలజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి సంబరాలను జరుపుకున్న విద్యార్థులు



**రామన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బాక జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ భవాని మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల విశిష్టతను తెలియజేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. సంక్రాంతి పండుగలో భాగంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను తెలియజేయడానికి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, వెంకటేశం, స్వామి, క్రాంతి, నాగమణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి ,ఉప సర్పంచ్ లకు సన్మానం చేసిన కురుమ సంఘం సభ్యులు

**రామన్నపేట, జనవరి 9 ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచి గర్కె సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటె రమేష్ లతోపాటు వార్డు సభ్యులను కురుమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బీరప్ప గుడి ఆవరణలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిందం లింగయ్య, మిర్యాల మల్లేష్, మోటె మల్లేష్, ఎర్ర అంజయ్య, కడగంచి ఐలయ్య బర్ల డేవిడ్ , గొరిగే కృష్ణ ,మల్లా లింగయ్య, మోటె రాములు, శీలం యాదయ్య, గురజా సోములు ,చిన్నం రమేష్, మోటె బీరప్ప, వల్లూరి ఐలయ్య మూట నరసింహ గొరిగె నరసింహ మోటె గోపాల్ ,బంగారి మొగులయ్య ,కొండే వెంకటేష్ ,మోటె అనిల్, లింగస్వామి, మల్లేష్, మిర్యాల బిక్షం, బర్ల స్వామి, మోటె క్రాంతి ,తోటగిరి కృష్ణ, చిన్నం వేణు, మోటె అనిల్ ,మోటె మదన్, మోటెచక్రపాణి, మిర్యాల లింగస్వామి, మోటె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వెంకట్ రెడ్డి

**గుండాల జనవరి 9 ప్రభాతవార్త :**

మండలంలోని వస్తాకొండూరు గ్రామానికి చెందిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్రస్థాయి సభ్యులు బాదే రూబెన్ కుమారుడు బాదే శ్రీమోన్ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఈ విషాద ఘటన పట్ల బాలల హక్కుల పరిరక్షణ వేదిక జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం స్వగ్రామమైన వస్తాకొండూరులో బాదే రూబెన్ ను కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. జాతీయ స్థాయిలో అనేక కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, తన స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు కునగళ్ళ మల్లేశం , కానుగంటి శ్రీశైలం లు పాల్గొని, శ్రీమోన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# పి ఆర్ టి యు టి ఎస్ పెద్దవూర మండల శాఖ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దవూర జనవరి 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో టిఆర్టియు పెద్దవూర మండల శాఖ నూతన క్యాలెండర్ ను జిల్లా పరిషత్ మాజి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి చేతుల మీదుగా, జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎంపీడీవో శ్రీమతి ఉమాదేవి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మండల విద్యాధికారి రాము చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష కార్యదర్శులు ఇరుమాదిపాపిరెడ్డి, ఎన్ దుర్గాప్రసాద్, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్రావు నాయక్, పెద్దగూడెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిన్న నారాయణ రెడ్డి, మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రూపా రెడ్డి, జిల్లా నాయకులు దేవేందర్, లక్షీ ృప్రభ, జానారెడ్డి, తుడి వెంకటరెడ్డి, కాసం శ్రీనివాస్, శైలేష్ నరేందర్, గోపాల్ కళా రామ్మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ



పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి ను వెంటనే అమలు చేయాలని, హెల్త్ కార్డులను అమలుపరచాలని, సర్వీస్ రూల్స్ రూపొందించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం చెల్లించాలని, మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని, అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు సిఆర్టి లతో సమానంగా వేతనాలు అందించాలన్నారు. ఇన్సర్వీస్ ఉపాధ్యాయులు లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఇతర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లి ్చాలని కోరారు.




## కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి



**పెద్దవూర జనవరి 9 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్షీ ్మనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి ప్రచార జీపు జాతను నారి ఐలయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 8 నుండి 18 వరకు జీపు జాతల ద్వార గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదయ్య, సిఐటియు జిల్లా నాయకులు ఎస్కె బషీర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవి నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, నాయకులు దోరేపల్లి మల్లయ్య,గజ్జల కృష్ణారెడ్డి, దుబ్బ ఏడుకొండలు,తరి రామకృష్ణ, ప్రభాకర్, మద్దుమ్ మొహిద్దిన్,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్ క్రీడలు ప్రారంభం

**త్రిపురారం,జనవరి 9. ప్రభాతవార్త:.**

తెలంగాణ మలి ఉద్యమకారుడు, అఖిలపక్ష నాయకులు చల్లా బట్ల వెంకట్రాంరెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి గ్రామీణ క్రికెట్ క్రీడలను స్థానిక సర్పంచ్ బైరం లక్షీ ్మ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 9 నుండి 12 వరకు నిర్వహించే ఈ క్రికెట్ క్రీడలతో పాటు మండల కేంద్రానికి చెందిన మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వెంకట్రాంరెడ్డి అభిమానులు, స్నేహితుల సహకారంతో నిర్వహించే ఈ పోటీలలో అవసరతలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులను తెలుసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నర్సిరెడ్డి, నరేందర్,కసిరెడ్డి నరేష్, అనుముల వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, అంబటి సోమయ్య, కందిమల్ల దామోదర్, దైద శీను, బైరం కృష్ణ, పడిశల శేఖర్ తదితరులున్నారు.

## చంద్రకళ చేయూత..తిధి భోజనం

**మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చే సినతిధి భోజనం కార్యక్రమాన్ని శుక్రవారం మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం లో ఘనంగా నిర్వహించారు. ఈ తిధి భోజనాన్ని ఆ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు చంద్రకళ చేయూతతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తిధి భోజనానికి సహకరించిన ఉపాధ్యాయురాలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి



కోటయ్య యాదవ్ , ఎడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టే మాధవి, టి శ్రీనివాసరెడ్డి, ధీరావత్ జల్ రామ్, యన్. చంద్రకళ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఇండ్లకు తాళాలు వేసి సొంత గ్రామాలకు వెళ్లేవాళ్లు గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరించి తాళాలు వేసిన ఇండ్లను లక్ష ్యం చేసుకుంటున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష ్మయ్య తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గుర్తుతెలియని దొంగలు అపరిచే వ్యక్తులు గ్రామాల్లో సంచరించి దొంగతనాలకు పాల్పడుతున్నారని, పండగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఎటువంటి విలువైన వస్తువులు ఉంచకుండా వారితో పాటు తీసుకెళ్లాలని, డబ్బు బంగారం లాంటిది బద్ధపరచుకునే విధంగా బ్యాంకు లాకర్ల ను వినియోగించుకోవాలన్నారు. వీలైతే దాతల సహకారంతో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అవసరమైన నిఘా ఉండేలా



చూసుకోవాలన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, ఎస్సై టు సైదులు, గ్రామ పోలీస్ అరుణ, కానిస్టేబుళ్లు మహేష్, రమేష్, దస్రు నాయక్ నాయక్, సిబ్బంది జానీ తదితరులు పాల్గొన్నారు.

## పూర్యానాయక్ తండాలో తాగునీటి సమస్యకు పరిష్కారం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 09 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండలం నాణ్యతండ గ్రామప ంచాయతీ పరిధిలోని పూర్యానాయక్ తండాలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ కేలోతు కాంతమ్మ - హరిలాల్ నాయక్ బోరు మరమ్మతులు చేయించి తండా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించారు. తక్షణ చర్యలతో సమస్య పరిష్కరించడంతో తండా ప్రజలు సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు రవి, కేలోతు హేమ్లా, కేలోతు నాగయ్య, హార్కవత్ పాండు, కేలోతు మహేష్, లక్షి ్మ నర్సయ్య, వెంకన్న, మల్లయ్య లు

## దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కండి

**హాలియా (నాగార్జునసాగర్,) ప్రభాతవార్త జనవరి, 9:**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక రంగాల వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన జీపు జాత ప్రదర్శన, సభలను విజయవంతం చేస్తూ దేశవ్యాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 8వ తేదీ నుండి ఫిబ్రవరి 12వ తేదీ వరకు చేపట్టిన జీపు జాత శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కు చేరుకుంది. ఎస్ కె బషీర్ మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను రద్దుచేసి 4 కోడ్లు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి తీసుకువచ్చిన వి బి రామ్ జి చట్టాన్ని, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్తో జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గోవింద్, నందికొండ మున్సిపాలిటీ నుండి శివ, తాహెర్, వ్యవసాయ కార్మిక సంఘం నుండి రవి నాయక్, కృష్ణారెడ్డి, కొండలు పాల్గొన్నారు.

## పాల్వాయి గ్రామ సభలో రసాభాస, భవన స్థలంపై సభ్యుల మధ్య వివాదం

**గుర్రంపోడు, జనవరి 09, ప్రభాతవార్త:**



గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామ పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున రాసాబాసగా మారింది. మహిళా స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ స్థలం విషయంలో సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకుంది. భవనాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలోనే నిర్మించాలని కొందరు ప్రతిపాదించగా, బీఆర్ఎస్ వార్డు సభ్యులు గట్టుపల్లి శాలిని కరుణాకర్ రెడ్డి, కొండ్రపల్లి గిరిబాబు, నల్ల రేణుక నందుబాబు, కుంటిగొర్ల లింగయ్య దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామంలోని గుడిపల్లి చౌరస్తా, మాదిగ బాయి, ఎర్ర గోరీల వద్ద భూముల విక్రయం కోసం చేసిన లేఅవుట్లలో ప్రభుత్వానికి కేటాయించిన బహిరంగ స్థలాల్లోనే ఈ భవనాన్ని నిర్మించాలని వారు పట్టుబట్టారు. ఆయా ప్రదేశాల్లో ప్రభుత్వ వాటా స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలపాలని వారు నిలదీశారు. అయితే, దీనిపై సరైన సమాధానం ఇవ్వకుండా "మేము అనుకున్న చోటే కడతాము, అంగీకారం ఉంటే సంతకాలు చేయండి లేదంటే వెళ్ళిపోండి" అని ఇతర సభ్యులు నిరక్ష ్యంగా సమాధానం ఇచ్చారు. ఈ ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ బీఆర్ఎస్ వార్డు సభ్యులు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చారు. గ్రామ సంపద అయిన ప్రభుత్వ స్థలాల వివరాలను దాచడం వెనుక ఉన్న ఆంతర్యాన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను అరికట్టాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళి పాళ ధనుంజయ నాయుడు**



**నేరేడుచర్ల జనవరి 9 ప్రభాతవార్త** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగు తున్న దాడుల ను అరి కట్టాలనిసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన షేక్ హసీనా ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేశారని హసీనా దేశం విడిచి పారిపోయే పరిస్థితి నెలకొన్నదనితాత్కాలిక ప్రభుత్వం యూనిస్ నాయకత్వంలో ఏర్పాటయిందని. శాంతియుత వాతావరణం నెలకొంటదని అందరూ భావించారు కానీ కొన్ని మతశక్తుల ప్రమేయం మూలంగా నిరంతర మత విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ ప్రత్యర్థులపై ,పత్రికా కార్యాలయాలపై యా దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు,బంగ్లాదేశ్ మైనారిటీ సమూహాల అయినా హిందూ ,సిక్కు, బౌద్ధుల పైన దాడులు జరుగుతున్నాయని కొన్ని మత సంస్థలు ఒక ప్రణాళిక బద్ధంగా ఈ దాడులను జరిపి రాజకీయాల ప్రయోజనాలుపొందాలనుకుంటున్నాయని తెలిపారు,తక్షణమే సంకుచిత రాజకీయాలు విడనాడి మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి అక్కడున్న హిందువులకు రక్షణ కల్పించాలంటే ఆదేశ హై కమిషనర్ , పాలకులతోని మాట్లాడి దాడులను అరికట్టి మైనార్టీలను రక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

**నేరేడుచర్ల జనవరి 9 ప్రభాతవార్త**



ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్ పిలుపులో భాగంగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నేరేడుచర్ల లోని పి.యం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయం లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు, ఆర్ టి ఈ యాక్ట్ కన్నా ముందు నియామకం అయిన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని. నూతన విద్యా విధానం 2020 ను రద్దు చేయాలని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు ను కల్పించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు, పి ఆర్ టి యు సూర్యపేట జిల్లా అధ్యక్షుడు కే వెంకటరెడ్డి సంఘీభావం తెలిపారుఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు డిటిఎఫ్ నాయకుడు ఆర్.శౌరి, టీఎస్ యుటిఎఫ్ నాయకులు కే.వెంకటేశ్వర రావు, యన్. నరసింహారావు,ఎ. అన్నపూర్ణ, యం. నాగమణి, బి. భానుమతి, యన్. వెంకటేశ్వర్లు, బి. బికోజి, యం. బాలు తదితరులుపాల్గొన్నారు

# శివశంకర వరప్రసాద్ సినిమా ఘన విజయం సాధించాలని జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



**పాలకవీడు,జనవరి,9, ప్రభాతవార్త** పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గాలో శుక్రవారం అఖిల భారత చిరంజీవి ఫ్యాన్స్ అసియోషన్ అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు అఖిల భారత చిరంజీవి ఫ్యాన్స్ అసియోషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ సూర్యాపేట జిల్లా రాంచరణ్ ఫ్యాన్స్ అసియోషన్ జిల్లా అధ్యక్షులు బైరు నిఖిల్, హుజూర్ నగర్ నియోజకవర్గ మెగా ఫ్యాన్స్ అసియోషన్ అధ్యక్షులు షేక్ సైనావలి, 12 తారీకు విడుదల అవబోతున్న శివశంకర వరప్రసాద్ సినిమా మంచి ఘన విజయం సాధించాలి అని ఈ చిత్రం సూపర్ డూపర్ హిట్టు కావాలి అని జాన్ పహాడ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చెయ్యడం జరిగింది. అనంతరం అఖిల భారత చిరంజీవి ఫ్యాన్స్ అసియోషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న మాట్లాడుతూ తెలుగు సినిమా రంగంలో ఎన్నో పాట్లు పడి వివిధ రకాల పాత్రలు పోషించి పలు భాషల్లో చిత్రాలు చేసి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి చిరంజీవి అని ఆయన వేసే డ్యాన్స్ స్టెప్పులకు డైలాగులకు నటనకు ఎంతటి వారైనా కాలు మెదపాల్సిందే పిధ అవ్వాల్సిందే అని అన్నారు. అతి త్వరలో రాష్ట వ్యాప్తంగా జిల్లా, మండల, గ్రామ స్థాయిలో చిరంజీవి అభిమాన సంఘాలను కలిసి రక్తదానం నేత్ర దానం పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలని బలోపేతం చేస్తానని అన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

**నేరేడుచర్ల జనవరి 9 ప్రభాత వార్త**

ప్రతి ఒక్కరూ సంస్క ృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కృషి చేయాలని నేరేడుచర్ల మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి చేసిన సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి ఉపాధ్యాయులు జానకి రాములు యాకూబ్ నాగ ప్రసాద్ జనార్ధన్ ఆదినారాయణ వీరాంజనేయులు నగేష్ శ్రీనివాస్ రెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవార్లకు ఘనంగా పాలాభిషేకములు

**మేళ్ళచెరువు జనవరి 09 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస ఉత్సవ 25వ రోజు కార్యక్రమాలలో భాగంగా అమ్మ వార్లకు పాలాభి షేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 25వ పాశురగానం, పఠనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నరగిరినాధుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణ మూర్తి శర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్చన శర్మ, శివధ నుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు**



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 9, ప్రభాత వార్త :** ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యనభ్యసించేందుకు గాను 4వ తరగతి పూర్తయిన విద్యార్థులు 5వ తరగతి ప్రవేశా లకు దరఖాస్తులు చేసుకోవాలని హుజూర్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దున్న వెంక టేశ్వర్లు శుక్రవారం కోరారు. రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో 2026 2027 విద్యా సంవత్సరానికి దరఖా స్తులు చేసుకోవాలని ఈ అడ్మిషన్ల ప్రక్రియ గత డిసెంబర్ 11న ప్రారంభమై ఈనె ల 21న ముగు స్తుందన్నారు. ఇంటర్ డిగ్రీ ప్రవే శాలకు అడ్మిష న్లు పొందడానికి ప్రతి ఏడాది ఆలస్యమవు తు న్నందున ఏడాది ముందస్తుగా అడ్మిషన్ల ప్రక్రియ మొదలు పెట్టి నట్లు తెలిపారు. అలాగే 6,7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లకు కూడా దరఖాస్తులు పెట్టు కోవాలని ఆయన సూచించారు. తెలంగాణ లోని ఎస్సీ ఎస్టీ బీసీ, సాధారణ గురుకుల సొసైటీల పరిధిలో 637 పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు 51,408 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలి పారు. ఈ పాఠశాలలో ఉచిత భోజన వసతి తో పాటు అర్హులైన ఉపాధ్యాయులతో కూడిన నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని పేర్కొన్నారు. పుస్త కాలు, దుస్తులు, షూస్ లు ఉచి తంగా ఇస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఈ సందర్భంగా కోరారు.

# ఆదర్శ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :**



మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను సంప్రదాయం బద్దంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నీ విద్యార్థులు ఆకట్టుకునే విధంగా ముగ్గుల పోటీలు, భోగి మంటలు, పొంగలి వంటలు నిర్వహించారు. వీటితోపాటు పాఠశాలలో సంప్రదాయం నృత్యాలు, పాటలతో కూడిన సాంస్క ృతిక కార్యక్రమాలు, వివిధ కళారూప ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను ప్రతిబింబించే విధంగా ఉత్సాహంగా సంబరాలు జరుపు కున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి మాట్లాడుతూ సంక్రాంతి లాంటి పండుగలు మన సంస్క ృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసి గొప్ప వేదికలని తెలిపారు. పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, సంస్కార విలువలు పెంపొందుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల పాఠశాలలో ముగ్గుల పోటీలు

**నేరేడుచర్ల జనవరి 9 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల ను నిర్వహించారు,ఈ ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహు మతులు అందజేశారు, అనంతరం సీనియర్ ఉపాధ్యాయురాలు జి శ్రీదేవి మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొనిన విద్యార్థులు రంగులతో మంచి నైపుణ్యంతో ముగ్గులు వేశారని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు జె శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి సైదాబీ నూర్జహాన్ బి శ్రీనివాస్ నెల్సన్ సబియా పాల్గొన్నారు

## బయో మైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్



**ఆలేరు, జనవరి 9,ప్రభాతవార్త:**

ఆలేరు పురపాలక సంఘం పరిధిలో సేకరించిన వ్యర్థాలను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి శాస్త్రీయంగా నిర్వహించేందుకు చేపట్టిన బయోమైనింగ్ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తడి చెత్తతో నాణ్యమైన ఎరువు తయారు చేసి రైతులు, తోటల అవసరాలకు వినియోగించనున్నట్లు తెలిపారు. అలాగే పొడి చెత్తను రీసైకిలింగ్ చేసి పారిశ్రామిక అవసరాల కోసం ఉపయోగించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ పరిశుభ్రత పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి. జగన్మోహన్, యాదగిరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లి లో ఉచిత దంత వైద్య శిబిరం



**తుర్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరుణ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య,కోడలు డాక్టర్ సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సమస్యలు ఉన్న పిల్లలకు ఉచితంగా వైద్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బానోతు బులి వీరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూషారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత వైద్యాన్ని అందించినందుకు డాక్టర్ చెన్న కిష్టయ్య, డాక్టర్ సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు బాలయ్య, నాయకులు బాలు యాదవ్, బిజీ మొల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## ఉప సర్పంచ్ తల్లి అంత్యక్రియలో పాల్గొన్న కల్లూరి

**రాజాపేట జనవరి 9 ప్రభాతవార్త**



రాజాపేట మండలం సింగారం గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి కరుణాకర్ రెడ్డి తల్లి జయమ్మ మరణించగా శుక్రవారం కుటుంబాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి రామచంద్ర రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎండి ఆబిద్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు సింగారం మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి బృందం పరామర్శించారు. మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## మల్కాపూర్ లో ఉచిత వైద్య శిబిరం



**తుర్కపల్లి ,జనవరి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు, ఉప సర్పంచ్ ఆకుల బాలయ్య ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల బృందం గ్రామస్తులకు వివిధ రకాల టెస్టులను ఉచితంగా నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణ వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సోన్నాయిల రఘు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**తుర్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రతిభ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాల నిలయంగా పండగలను జరుపుకోవడం అందులో భాగంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య ,రామలీల శైలజ ,రాజేశ్వరి ,కల్పన, శిరీష ,స్వీటీ రెడ్డి ,కవిత, నవనీత ,విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**ఆలేరు, జనవరి 9,ప్రభాతవార్త:**



ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు శుక్రవారం రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆలేరు పురపాలక సంఘాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వార్డు అధికారులతో సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను సమీక్షించారు అనంతరం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన పలు సూచనలు జారీ చేశారు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ విధులను నిర్వహించాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్,తహసీల్దార్ ఆంజనేయులు, మేనేజర్ జగన్, వెంకటేష్, నాగేందర్, యాదగిరి,ఏలియ్య, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గర్భకోశ నివారణ చికిత్సలు.

**.. రాజాపేట జనవరి 9 ప్రభాతవార్త**

నేమిల గ్రామంలో శుక్రవారం పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరం నిర్వహించారు. ˇ గ్రామ సర్పంచ్ పులి రాజు, ఉప సర్పంచ్ శివకుమార్ లు ప్రారంభించారు. .° మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతు సోదరులందరూ పాడి పశువులకు ఈనిన తర్వాత తప్పకుండా మూడు నెలలకు కట్టించాలని తెలిపారు. పోషణలో పిండి పదార్థాలు, మాంసకృతులు విటమిన్లు స్థూల సూక్ష్మ పోషకాలు మినరల్స్ సమతుల్యంగా ఇస్తే పాడిపశువులు సరైన సమయంలో ఏదోకొచ్చి మూడు నెలలు లోపు కట్టే అవకాశం ఉంటుందన్నారు. రైతు సోదరులందరూ వందరోజుల ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆవుల, గేదెల పాకలు1 లక్ష రూపాయలు, గొర్రెల మరియు మేకల పాకలు 92 వేలు మరియు కోళ్లపాకలు 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకోవాలని




## హరీష్ రావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చిలుపు స్వామి

**ఆలేరు, జనవరి 9,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు చిలుకు స్వామి నిరోష నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నూతన సంవత్సరం హరీష్ రావుకు మరింత ఆరోగ్యము ఆరోగ్యం దీర్ఘాయుష్షు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు .ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న హరీష్ రావు సేవలు అభినందనీయమని తెలిపారు

## పీఎం విశ్వకర్మ యోజన కింద 120 కుట్టుమిషన్లు



**ఆలేరు, జనవరి 9,ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద 17 కులాలకు సంబంధించిన లబ్ధిదారుల కోసం టైలరింగ్ విభాగంలో 120 కుట్టుమిషన్లు ఆలేరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కు చేరుకున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, పట్టణ జనరల్ సెక్రటరీ సుంకరి సృజన్ కుమార్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, ఉపాధ్యక్షుడు సుక్కరాజు, సీనియర్ నాయకులు బడుగు జాంగిర్, బందెల సుభాష్, ఎలగందుల సురేష్, పేరపు ఆనంద్, పాశికంటి సంపత్, గుర్రం నరసింహులు, బీదని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**తుర్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అంగన్వాడీ కేంద్రంలో భోజనం యొక్క నాణ్యతను పరిశీలించారు .తల్లులకు పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు భూలి వీరన్న ,ఉప సర్పంచ్ మల్లె బోయిన హేమలత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన ,ఆయా కోట మాధవి, గర్భిణీలు ,బాలింతలు విద్యార్థులు భవిత ,అనూష, రమాదేవి, మహేశ్వరి, మోని క పాల్గొన్నారు

రైతు సోదరులకు సూచించారు . ఈ చికిత్స శిబిరంలో రఘునాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ కె భాస్కర్, గోపాలమిత్ర సూపర్ వైజర్ గోపగాని భానుప్రసాద్ గోపాలమిత్రులు మహేష్, సట్టు బాల కిషన్,రామ్ చందర్, శ్రీశైలం పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్ అజయ్ పాల్గొన్నారు.

## చెత్త డంపు యార్డుకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలి



**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ చెత్త డంప్ యార్డుకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మునిసిపాలిటీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, వార్డ్ ఆఫీసర్ శ్రీలేఖకు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, చెత్త డంపు యార్డుకు ప్రహరీ గోడ లేనందున, డంపు యార్డులో వేసిన వ్యర్థ పదార్థాల కోసం, కుక్కలు కోతులు స్వైర విహారం చేస్తున్నాయని, ఈ సందర్భంగా అక్కడ రోడ్లమీద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే వెంటనే ప్రహరీ గోడను నిర్మించాలని ఆయన డిమాండ్ చేసినారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ యూనిట్ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేసినారు వ్యర్థ పదార్థాలను కలిపి కాలుస్తున్న సందర్భంలో వెలువడుతున్న వాయు కాలుష్యం వలన డంప్ యార్డ్ కు దగ్గరలోనే ఉన్న హాస్టల్ విద్యార్థులు, రైతులు అనేక రకాల శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు తిరుమలగిరి లో ఉన్న 15 వార్డులకు 60 మంది సిబ్బంది అవసరం కాగా, 45 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని, దీనితో సిబ్బందిపై అదనపు భారం పడటమే కాక, వార్డులలో ఎక్కడ చెత్త అక్కడ పేరు కొనిపోయి వార్డులన్నీ ఈగల దోమలమయం అవుతున్నాయని ఆయన అన్నారు. అలాగే సిబ్బందికి చేతులకు గ్లౌజులు, కాళ్లకు చెప్పులు,షూస్, మాస్కులు అరకొరగా అందిస్తున్నారని ఆవేదన చెందారు. అలాగే సిబ్బందికి ఇవ్వాల్సిన బెల్లము నూనెలు సబ్బులు తదితర వస్తువులను కూడా తగ్గించి ఇస్తున్నారని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించని యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ డివిజన్ సహాయ కార్యదర్శులు బత్తిని శ్రీనివాస్, మూరగుండ్ల జానీ, ఎం సి పి ఐ (యు ) నాయకులు నలుగురి రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఈదుల యాదగిరి,ఎండి జానీ బేగం, చాగంటి నర్సక్క,కందుకూరి రవి, వనగండ్ల సోమయ్య, ఎస్ కే యాకూబ్, పత్తి పురం యాదగిరి, కందుకూరి మహేష్, ఎర్రవెల్లి వెంకన్న, దాసరి లక్ష్మి ్మ, తాళ్ల సోమలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతకు “సర్పంచ్ కర్నాటి“నే ముందడుగు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త)**

:జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఆదర్శంగా నిలిచారు. రామన్నగూడెం గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష ్యమని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ గ్రామం–స్వచ్ఛ రామన్నగూడెం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గ్రామ ప్రజలతో కలిసి సర్పంచ్ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా చెత్తను ఎత్తి, రోడ్లు ఊడుస్తూ ముందుండి పనిచేయడంతో సిబ్బంది, గ్రామ ప్రజల్లో విశేష ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిందర్, సీహెచ్ఓ బిచ్చు నాయక్, కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం గిరిజ, అంగన్వాడీ



టీచర్ పుష్పలత, వార్డు సభ్యులు తవిటి సైదులు, శారద నాగరాజు, ముఢావత్ తనేష్, స్రవంతి, మర్రి లతీఫ్, గంట రవి, మాగి మీనాక్షి , ముచ్చపోతుల సరిత, రామకృష్ణ, ఆలకుంట్ల బాలనర్సింహ్మా, ఆశా కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శ స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ పేర్కొన్నారు.

## ఉయ్యాలవాడ గ్రామంలో కొత్త వీధి లైట్ల ఏర్పాటు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త):**



జాజిరెడ్డిగూడెం మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో సర్పంచ్ పాశం కరుణ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వీధి లైట్ల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధి లైట్లు లేని ప్రాంతాల్లో అలాగే పాడైపోయిన లైట్ల స్థానాల్లో కొత్త ఎల్ఈడీ వీధి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ స్వయంగా పరిశీలించి, గ్రామ సిబ్బందితో కలిసి పనులు చేయించి ప్రతి లైట్ సరిగా పనిచేస్తుందో లేదో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోటమర్తి మేనకా వెంకన్న, వార్డు మెంబర్లు, గ్రామశాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు రాత్రివేళ భద్రతతో పాటు సరైన వెలుతురు అందేలా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

**మోతె, జనవరి 10 ప్రభాతవార్త.**



..మోతె మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు వేసి, సంప్రదాయ నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఛైర్మన్ ఇండ్ల ధనమూర్తి, కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు బహుమతులను అందజేశారు.ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## ముందస్తు సంక్రాంతి వేడుకలు

**మోతె, జనవరి 10 ప్రభాతవార్త.**

..మోతె మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణంలో రంగు రంగుల ముగ్గులు వేసి, సంప్రదాయ నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకల్లో భాగంగా పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఛైర్మన్ ఇండ్ల ధనమూర్తి, కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సూర్యాపేట వార్త



## సర్పంచిని సన్మానించిన ఉపాధ్యాయులు



**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం సర్పంచ్ చిరంజీవిని ఎంపీపీ ఎస్ రాఘవాపురం మరియు జేత్య నాయక్ తండ ప్రధానోపాధ్యాయులు రామ్ ధన్..జేత్య తండా హెడ్మాస్టర్ శివ ప్రియాంక మరియు రెండు పాఠశాలల అంగన్వాడీ టీచర్స్ నూతనంగా ఎన్నిక కాబడిన రాఘవపురం సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ గుగులోతు మంజుల రమేష్ నాయక్ లనుపాఠశాల తరఫున ఘనంగా సాల్వాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి జి సోమేశ్వర్ మరియు పంచాయతీ సెక్రటరీ సరిత ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న రామ్మూర్తి కత్తి శీను ధరావత్ నాగన్న మదర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త**

నిరుపేదల ఆరోగ్యానికి భరోసాగా సిఎం సహాయనిది అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన ధరావత్ అనిత శుక్రవారంనాడు తాటిపాముల గ్రామంలో శ్రీరాం తండా లోముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ ను తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన ధరావత్ అనిత ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ 1.75,000/ రూపాయల చెక్కును ఆ గ్రామానికి చెందిన కోలా రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరియు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో చెక్కు ఇవ్వడం జరిగింది వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఐజాక్టో పిలుపు: నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల విధులు



**జాజిరెడ్డిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త**

:ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్ మరియు జాతీయ విద్యా విధానం–2020 (ఎన్ఈపీ–2020)ను రద్దు చేయాలని, ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరుతూ ఐజాక్టో ఇచ్చిన పిలుపులో భాగంగా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## లక్కారం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం 8 వ వార్డు శ్రీరాంనగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాధారణ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులకు శుక్రవారం స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి, ఫిషరీస్ జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్



కోయ్యడ సైదులు గౌడ్, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహా, పాశం శ్రీనివాస్, ఊదరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య కంపెనీ ఏర్పాటును నిలిపివేయాలని కలెక్టర్ కు వినతి

**చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ఆరెగూడెం గ్రామం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయ తలపెట్టిన కాలుష్యాన్ని వెదజల్లే రసాయన పరిశ్రమ జెనెటిక్ క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిలిపివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ గ్రామ సర్పంచ్ ఎన్నెపల్లి ధనలక్ష్మి ౣ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతి పత్రం అందజేశారు. ఆరెగూడెం గ్రామ పరిధిలో ఎటువంటి రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని బ్రో గతంలోనే గ్రామ సభ తీర్మానం చేసిందని, గ్రామ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా రసాయన పరిశ్రమను ఏర్పాటు చేయడాన్ని గ్రామ ప్రజలు ముక్తకటంతో వ్యతిరేకిస్తున్నందున కంపెనీ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని సర్పంచ్ కలెక్టర్ ను కోరారు. ఉప సర్పంచ్ నిమ్మల సత్యనారాయణ, వార్డు సభ్యులు గంగనబోయిన శ్రీశైలం, పల్లె లింగస్వామి, గంగనబోయిన వెంకటేశం, మునగాల అమరేందర్ రెడ్డి, కందుల శ్రీశైలం, గ్రామ పెద్దలుజాల మల్లేష్ యాదవ్, కొలను ఆగిరెడ్డి, గంగనబోయిన హనుమయ్య యాదవ్, కొంతం శ్రీనురెడ్డి, పల్లె రాజు, సామ మహేందర్ రెడ్డి, చినాల శ్రీశైలం, కుమ్మిడాల మధు, కట్ట చంటి, కట్ట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గుల పోటీలు

### సర్పంచ్ సూర్య నాయక్

**మిర్యాలగూడ, జనవరి 9 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలంఐలాపురం ఎంపీయుపిఎస్ గ్రామంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా శుక్రవారం గ్రామ సర్పంచ్ బాణావత్ సూర్య నాయక్ ఆధ్వర్యంలోవిద్యార్థులకు రంగువల్లుల పోటీలు నిర్వహించారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు రంగు రంగులతో ముగ్గులను వేశారు. ఉత్తమ రంగవల్లికకు బహుమతులను సర్పంచ్ సూర్య నాయక్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థులకు పండుగలు విశిష్టతను తెలియజేసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం



అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి వెంకయ్య, న్యాయ నిర్మాతలుగా మహిళా ఉపాధ్యాయులు పులి సరస్వతి, లక్ష్మీ ౣ, కోటేశ్వరి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పీఆర్‌టీయూ టీఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**మోతె, జనవరి 10 ప్రభాత వార్త..**

.పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర డైరీ, క్యాలెండర్ ను నామవరం జెడ్పీహెచ్ఎస్ లో శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీఓ కృష్ణవంశీ, ఎంఈఓ గోపాల్‌రావు, మండల గౌరవ అధ్యక్షులు లక్ష్మీ ౣ నరసింహ చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఊట్కూరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూ టీఎస్ ద్వారానే సాధ్యమవుతుందని, త్వరలో పీఆర్‌సీ పెండింగ్ బిల్లులు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అంశాల్లో సానుకూల నిర్ణయం వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామ్ రెడ్డి, యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్, శ్రీను, రాష్ట్ర కార్యదర్శులు లక్కపాక ప్రవీణ్ , మంగత్య నాయక్, జిల్లా కార్యదర్శి మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల కోసం గ్రామపంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

**తుంగతుర్తి . జనవరి 9. ప్రభాతవా**

మండల కేంద్రంలో గత రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ రెండు నెలల నుండి నల్లాలు రాక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పండుగ దగ్గరికి వస్తున్న కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక బోర్ల కానుండి బిందెలతో మోసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తమకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నూరు పూర్ణమ్మా, కటకం ఈశ్వరమ్మ , లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మ, తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రమ, జ్యోతి, బొంకూరి మల్లేష్ , తడకమళ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన గ్రామ కార్యదర్శి

**తుంగతుర్తి. జనవరి 9. 9 ప్రభాతవార్త**



గృహం నిర్మించుకుంటున్న వ్యక్తి ఇంటి నంబర్ మంజూరు కోసం పంచాయతీ కార్యదర్శి దగ్గరకు వెళితే డబ్బులు డిమాండ్ చేసి లంచం తీసుకుంటుండగా గ్రామ కార్యదర్శి శుక్రవారం ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గాచిక్కాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముందస్తు ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, లంచం తీసుకుంటున్న క్షణంలోనే గ్రామ కార్యదర్శిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి జగదీశ్ చంద్ర మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నూతన ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా తన ఇంటి నెంబర్ కొరకు కార్యదర్శిని సంప్రదించగా కార్యదర్శి బరపటి కృష్ణ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని ఏసిబిని ఆశ్రయించడం జరిగిందన్నారు. అట్టి ఫిర్యాదును పరిశీలించిన తర్వాత ఫిర్యాదుదారున్ని మరోసారి కార్యదర్శి దగ్గరికి పంపించి ఇంటి నెంబరు కు అనుమతి ఇవ్వాలని కోరగా అట్టి కార్యదర్శి రూ.6 వేలు ఇస్తేనే ఇంటి నెంబరు ప్రాసెస్ చేస్తానని డిమాండ్ చేశాడని తెలిపారు. అట్టి సమాచారాన్ని పరిగణలోకి తీసుకొన్న నల్లగొండ రేంజ్ యూనిట్ ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. అతని నుంచి మొత్తం రూ.6000 రికవరీ చేసినట్టు తెలిపారు. పంచాయతీ ఎంపీఓ ను పిలిపించి విచారిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్యదర్శి సొంత గ్రామమైన కుక్కడంలో ఇంటిపై కూడా మరొక టీం ఏమైనా అక్రమ ఆస్తులు ఉన్నాయా అని సోదాలు చేస్తున్నట్టు తెలిపారు. కార్యదర్శి కృష్ణను అరెస్టు చేసి హైదరాబాద్ నాంపల్లి లోని ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఏసీబీ 1064 కు సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏసీబీని సంప్రదించడానికి ఏసీబీ క్యూ ఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించబడుతుందనీ తెలిపారు. బాధితుడి( ఫిర్యాదు దారుడి) పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ ఘటన గ్రామస్థుల్లో కలకలం రేపగా, అవినీతిపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ స్పష్టం చేసింది. ఈ దాడిలో ఏసీబీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపోలో ఏర్పాటు చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు బస్ డిపో నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు తిరుమలగిరిలో తక్షణమే బస్ డిపో నిర్మాణం చేయాలని ప్రస్తుతం ఉన్న బస్టాండ్ లోకి అన్ని డిపోల బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని వాటితో పాటు కోతులను కుక్కలను నివారించాలని అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని తిరుమలగిరి డెవలప్మెంట్ కు మీరు ఎంతో కృషి చేయాలని ఆర్టీసీ డిపో నిర్మాణ కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య కోరారు తిరుమలగిరి వ్యాపార పరంగా దినదినము అభివృద్ధి చెందుతూ రోజుకు కొన్ని వేల మంది తిరుమలగిరికి వ్యాపార పరంగా ప్రయాణపరంగా వచ్చి పోతుంటారు వారందరికీ బస్ వసతి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు తిరుమలగిరి ఎక్స్ రోడ్ నందు బస్ స్టాప్ ఉండడంతో కనీసం కూర్చోడానికి జాగలేక ఎండల చంటి పిల్లల ఎత్తుకొని ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతూ దుకాణం దారి షట్టర్ ముందు నిలబడితే వ్యాపారస్తులు ప్రయాణికులను నిలబడనీయకపోవడం కనీసం మూత్రశాలలు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు తిరుమలగిరి డెవలప్ కావాలన్నా ఆర్టీసీకి ఆదాయం పెరగాలన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం తిరుమలగిరిలో తక్షణమే బస్ డిపో నిర్మాణం చేయాలి ప్రస్తుతం ఉన్న బస్టాండ్ లోకి బస్సులన్ని రప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నాం. ఈ కార్యక్రమంలో బస్ డిపో నాయకులు ఎస్.కె పాషా చిలకల రమేష్ వేల్పుల లింగయ్య జక్కుల రమేష్ నలుగురి రమేష్ కందుకూరి కొండయ్య పాలబిందల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ భవనం ప్రారంభం

**చౌటుప్పల్, జనవరి 9 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించాలనే లక్ష ్యంతో గ్రామ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన నూతన వాటర్ ఫిల్టర్ భవనాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ భీమిడి ప్రదీప్ జీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరలో నీటి శుద్ధి యంత్రం ఇన్స్టలేషన్ కూడా పూర్తి చేసి త్రాగేందుకు మంచినీరు అందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ పాలకవర్గం ప్రధాన లక్ష ్యమని, ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాతరాజు దానంజయ్య, వార్డు సభ్యులు బాతరాజు పద్మ, ఉప్పు వీరేశం, పిట్టల శోభ, పల్చం శంకరయ్య, బాతరాజు లింగస్వామి, చెన్నగొని సుశీల, తూర్పింటి సుజాత, చేగురి లింగస్వామి, రాధారపు సత్తయ్య, గ్రామ పెద్దలు కూర్నాల వెంకటేష్, బోడిగే ఆనంద్ గౌడ్, చెన్నగొని వెంకటేష్, తూర్పింటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అదానీ సిమెంట్ ఇండస్ట్రీ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

**పాలకవీడు,,9,జనవరి, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలోని పశువైద్యశాలలో అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ కేళావత్, కవిత కిరణ్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, పాల్గొని మొత్తం ముప్పై బర్రెలకు, గర్భకోశ చికిత్స నలభై దూడలకు నట్టల మందు, ముప్పై బర్రెలకు కాల్షియం పౌడీ ముప్పై బర్రెలకు, మినరల్ మిక్చర్ అందించడం జరిగిందని పశు వైద్యులు డాక్టర్, శ్రీకాంత్, డాక్టర్, సురేష్ లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అదానీ పౌండేషన్ సిఎస్ఆర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజాబాబు గోపాలమిత్రులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన అధికారులు

**గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లి లోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రునాయక్ గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ తో కలిసి పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న కనీస వసతులను వారు పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న భోజనం సదుపాయాలను, టాయిలెట్స్ ను వారు ప్రత్యేకంగా పరిశీలించారు. కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ అన్ని తరగతుల సిలబస్ పూర్తి అయిందని, 9 10 తరగతిలో పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో మెనూ ప్రకారం మధ్యాహ్నం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నట్లు అధికారులకు వివరించారు. కార్యక్రమంలో గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏపీవో ఆర్ సురేష్, ఉపాధ్యాయులు, సి ఆర్ పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మొక్కలు పెంచేందుకు కృషి చేయాలి

**గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :**



నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను పెంచాలని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో 2025 26 సంవత్సరానికి గాను ఏర్పాటుచేసిన నర్సరీని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీని పర్యవేక్షణ చేసేవారు నాణ్యమైన మొక్కలను అందించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. నాణ్యమైన మొక్కలను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఆర్ సరోజ, ఏ పీ ఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, నర్సరీ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు

**పాలకవీడు,జనవరి,9, ప్రభాతవార్త** ఈరోజు పాలకవీడు మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మండల విద్యాధికారి కాటా,ఇంజమూరి మరియు మండల పరిషత్ అధికారి వీరయ్య, ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేజీబీవీ లోని డైనింగ్ కిచెన్ టాయిలెట్లు మరియు మరుగుదొడ్లను తనిఖీ చేయడం జరిగింది. వంటశాలలో సామాన్లు భద్రపరిచే కిరాణా స్టోర్ గదిని మరియు మంచినీటి వసతి ఉన్న ప్రాంతాన్ని శుభ్రపరిచే ప్రాంతాన్ని తనిఖీ చేసి చూడడం జరిగింది ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి సుజాత,తో పలు అంశాలను చర్చించడం జరిగింది వంటగది డైనింగ్ హాల్ కిరాణా స్టోర్ సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వంటకు ఉపయోగించే నూనె కోడి గుడ్లు అన్ని రకాల ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. బియ్యం మరియు నిల్వచేసిన కూరగాయలు పరిశీ లించడం జరిగింది ఈ సందర్భంగా మండల విద్యాధికారి మండల పరిషత్ అధికారి కేజీబీవీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది పరిశుభ్రత కొరకు తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు కూడా సూచించడం జరిగింది. తాగునీటి నిర్వహణ విధానాన్ని పరిశీలించడం జరిగింది డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి సూచించడం జరిగింది. విద్యార్థుల అడిగి ఏ పాఠ్యాంశాలలో ఎంత మేరకు సిలబస్ పూర్తయినది తెలుసుకోవడం



జరిగింది సిలబస్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇంకా మెరుగైన విధంగా నిర్వహించ డానికి చర్యలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను కూడా విద్యార్థులకు నిర్వహిస్తుండటం తో వారిని అభినందించి కేజీబీవీ నిర్వహణ పట్ల పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్త పరిచారు.. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి సుజాత మండల పరిషత్ అధికారి వీరయ్య, ఇతర సీఆర్పీలు పీజీసీఆర్టీలు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇల్లు కల సాకారం చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**డిసిసి మాజీ ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ**



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 9, ప్రభాత వార్త:** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి త్వరలో అర్హులైన అందరికీ ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారని మాజీ డిసిసి ఉపాధ్యక్షులు ఎస్ కే మన్సూర్ అలీ అన్నారు. శుక్రవారం పట్ట ణంలోని తహసీల్దార్ కార్యాల యంలో సింగిల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను తీసుకునేందుకు ఏర్పాటుచేసిన 4 కౌంటర్ల ను ఆయన పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడు తూ ఎన్నో సంవత్సరాలుగా నిరుపేదలు సొంతగూడు కోసం ఎదురు చూస్తున్నారని రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని వారందరికీ ఫణిగిరి గట్టు వద్ద కోట్లాది రూపాయలతో నిర్మించి పూర్తి కావస్తున్న 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు మార్చి లేదా ఏప్రిల్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చేందుకు రెవె న్యూ అధికారులను ఆదేశించి దరఖాస్తులు జనవరి 20 వరకు తీసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారని కొనియాడారు. రెవిన్యూ అధికారులు మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషికి సహకరించి నిర క్షరాస్యులైన పేద ప్రజల దరఖా స్తులు నింపే విధంగా తప్పులు లేకుండా చూసి అర్హులకు ఇల్లు అందేలా అవినీతికి అవకాశం లేకుండా కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా ఆయన కొంత మంది నిరక్షరాస్య పేదలకు దర ఖాస్తులు నింపి వారు దరఖాస్తు చేసుకునేలా సహకరించారు

# సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సాధించాలి

**కె.వి.కె హెడ్ ఇంచార్జ్ డాక్టర్ డి నరేష్**

**గరిడేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త :** రైతాంగం సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ ఇన్చార్జ్ డాక్టర్ డి నరేష్ కోరారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ మేనేజ్మెంట్ ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతుల కోసం సేంద్రియ వ్యవసాయం సాగుపై 5 రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టి దానిని యువ రైతులు కూడా సాగు చేసే విధంగా చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి సేంద్రియ ఉత్పత్తుల వైపు యువ రైతులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ రెట్టింపు ఆదాయం వచ్చే పంటలను ఎంచుకొని సాగు చేపట్టాలని కోరారు. రసాయన ఎరువులు మోతాదుకు మించి వినియోగించడం వల్ల భూసారం తగ్గిపోతుందని అంతేకాకుండా కాలుష్యానికి గురవుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం చేపట్టడం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవచ్చని తెలిపారు. సేంద్రియ వ్యవసాయానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, రైతులతో పాటు యువత కూడా దీనిపై ఆసక్తి చూపాలని ఆయన కోరారు. సేంద్రియ వ్యవసాయం చేపట్టడం ద్వారా పంట సాగు చేయడమే కాక ఆవు పేడ, మూత్రం ద్వారా సబ్బులు, షాంపూలు, అగరబత్తులు వంటి వివిధ ఉత్పత్తులను తయారు



చేసుకుని అదనపు ఉపాధి పొందవచ్చునని రైతులకు వివరించారు. అనంతరం కె వికె శాస్త్రవేత్త ఏ కిరణ్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతుల కోసం వివిధ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు విస్తరణ కార్యకలాపాలు, ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలు, రైతులకు అందుబాటులో ఉన్న ఉత్పత్తులపై అవగాహన కల్పించారు. ఐదు రోజుల శిక్షణలో రైతులు పొందిన అనుభవాలను ముగింపు సమావేశంలో పంచుకున్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు ట్రైనింగ్ మాన్యువల్ కిట్, జీవన ఎరువులు, వేప నూనె, పప్పు పిండి, బెల్లం, వేస్ట్ డీకంపోజర్ తదితర సేంద్రీయ ఇన్ పుట్స్ ను రైతులకు పంపిణీ చేసి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కె వి కే శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, సుగంధి, ప్రోగ్రాం కంప్యూటర్ నరేష్, ఆఫీస్ సూపరిండెంట్ ఉపేందర్ తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది శిక్షణ పొందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాను వినియోగించవద్దు

**ఎస్ ఐ రవీందర్**

**నేరేడుచర్ల జనవరి 9 ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా ఎగురవేసే గాలిపటాలకు చైనా మాంజాను ఉపయోగించరాదని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు శుక్రవారం నేరేడుచర్లలో నిహుజూర్నగర్ రోడ్ లో గల శివ దుర్గ గాలిపటాల దుకాణాన్ని తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ చైనా మాంజా పై ఆంక్షలు ఉన్నాయని, ప్రజలు గాలి పటాలను దారాలతో ఎగురవేయాలని చైనా మాంజాను విక్రయించిన కొనుగోలు చేసిన ఉపయోగించిన వారిపై చట్టరీత్యా చర్య తీసు కుంటామని హెచ్చరించారు



# తిరుమలగిరి పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తాం



**తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల కేంద్రంలోని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం నాడు పాత గ్రామంలోని చెరువు కు అమృత్ నిధులతో మూడు కోట్ల 14 లక్షల 60000 తో మంజూరైన మినీ ట్యాంక్ బండ్ పనులను శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా నాటికి మహిళలందరూ ఈ చెరువు కట్ట వద్దనే బతకమలు ఆడుకునే విధంగా తయారవుతుందని ఆయన చెప్పారు ఈ యొక్క చెరువులో సుందరవదనంగా తయారు చేసి ఆలాదకరంగా ఉండేటట్లు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి మున్సిపాలిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తామన్నారు తిరుమలగిరి మున్సిపాలిటీలో మట్టి లేని రోడ్డుగా తయారు చేసి ఏ వీధికి వెల్లిన సిసి రోడ్లే కనపడేటట్లుగా ఉండే విధంగా తయారు చేస్తామన్నారు మున్సిపాలిటీకి 15 కోట్లు మంజూరయ్య అని త్వరలోనే అన్ని వీధిలలో డ్రైనేజీలు సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు మాలిపురం ఎక్స్ రోడ్ నుండి మాలిపురం చెరువు వరకు డబల్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాని పక్షాన నిలబడిందని ఆయన అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం తినేందుకు సన్న బియ్యం ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన చెప్పారుచెరువు కట్ట ఈ కోసం నుండి చివరి వరకు ఎంతో సుందరవందంగా తయారు చేయడమే తమ లక్ష ్యం అన్నారు త్వరలోనే పూర్తి చేసి ఆహ్లాదకరంగా తయారు చేస్తామన్నారు ఈ చెరువు కట్టపైనే వాకర్లు వాకింగ్ చేసుకునే విధంగా తయారు చేస్తామన్నారు ఏ ఎలక్షన్లు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతుగా ఉండి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ కార్యనిర్వాన అధ్యక్షులు జమిలాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ కందుకూరి లక్ష్మయ్య ఎల్సోజు నవీన్ చారి కడెం లింగయ్య గిలకత్తుల ప్రియలత రాము గౌడ్ ఫతేపురం సరిత మున్సిపల్ కమిషనర్ మున్నీర్ హాలీ డి ఈ రమాదేవి ఏఈ అనిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శోభ మున్సిపల్ సిబ్బంది 11వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**బీబీనగర్, జనవరి 9 ప్రభాత వార్త:**

ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఎం. హనుమంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని, వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారని, వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా, ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం అయిన రోజు నుండి ఆసుపత్రి లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు చేయడం జరిగిందని, ఇక్కడే



అవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డి డి ల రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలన్నారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిరక్ష ్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అసంపూర్తిగా ఫ్లోర్ లో ఉన్న బిల్డింగ్ ను శుభ్రం చేయాలని, బిల్డింగ్ పైకి వెళ్ళడానికి మెట్లు, చుట్టూ కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు.

## గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**మోత్కూర్ జనవరి 9 ప్రభాతవార్త**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, గ్రామీణ పేదలకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహారించు కోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఆయన మోత్కూర్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... గ్రామాలలో వలసలు నివారించి స్థానికంగా పనులు కల్పించాలని వామపక్షాలు చేసిన అనేక పోరాటల ఫలితంగా 2005 లో యూపి ఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం తెచ్చారని దానితో గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజుల పనికల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుందని, కాని 2014 లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ, నిధులని గణనియంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను కూడ తగ్గించుకుంటూ వస్తుందని విమర్శించ్చారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్సి ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన నిరుపేద కూలీలకు ఉపాధి కల్పిస్తున్న చట్టాన్ని కేంద్రం నిరుకార్చడం సరికాదని, ఇప్పుడున్న చట్టంలో కేంద్రం 90 శాతం రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేస్తున్నాయని, కాని ప్రస్తుత బిల్లులో కేంద్రం నిధులను 60 శాతానికి కుదించి, 40 శాతం నిధులు రాష్ట్రలే భారించాలని పేర్కొనడం దారుణం అని అన్నారు. ఇప్పటికే నిధులలేమితో అల్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు బారాలు మోపుతూ చట్టాన్ని నిరుకార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును తొలగించి వికసిత భారత్ గ్యారేంటి ఫర్ రోజ్ గారీ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ 2025 ( విబీ జీ రామ్ జీ ) గా మార్చి బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సంప్రదాయలను తుంగలో తొక్కి, ప్రతిపక్షాలు మాట్లాడే సమయం ఇవ్వకుండా బిల్లు అమోదించారని విమర్శించ్చారు. ప్రజాస్వామ్యవాదులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## శ్రీ స్వామివారి సేవలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ విష్వనాథన్

**యాదాద్రి భువనగిరి, జనవరి 9 (ప్రభాతవార్త)**

:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామివారిని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, కాంచీపురం మాజీ ఎంపీ విష్వనాథన్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూ దర్శనం అనంతరం వేద ఆశీర్వచన మండపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేశారు. ఈ దర్శన కార్యక్రమంలో ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షి ంచారు. అనంతరం బీర్ల అయిలయ్య స్వగృహంలో విష్వనాథన్‌ను కుటుంబ సభ్యులతో కలిసి సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## గ్రామీణ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**ఆత్మకూర్ (ఎం,) జనవరి 9 (ప్రభాతవార్త)**

:క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్సీ నెల్లికంటిసత్యం అన్నారు. ఆరుట్ల కుటుంబం విద్య, క్రీడల అభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ కన్వీనర్ సుశీల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి దశరథ్, సర్పంచ్ బీసీ ధనలక్షి ్మ చంద్రగౌడ్, మాజీ సర్పంచ్ పూర్ణచంద్ర రాజు, పిటిల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, స్వామిదాసు, నాతి మల్లేష్, జట రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులునూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, జనవరి 09, ప్రభాతవార్త:**



రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించుటకు ప్రతి ఎం ఇ ఓ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులతో విద్యాశాఖ పై సమీక్షసమావేశం, నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 10 వ తరగతి వార్షిక పరీక్షలలో ప్రతి పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని అలాగే 10 వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్పెషల్ తరగతులు, విద్యార్థులకు అభ్యాసనన పుస్తకాలు అందించాలని , 2 ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని, ప్రతి విద్యార్థికి ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, స్కేలు ఇవ్వాలని సంబంధిత ఏం ఇ ఓ లను కలెక్టర్ ఆదేశించారు. అలాగే 9,10 వ తరగతి ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ల సంబంధించి దరఖాస్తులను సమర్పించాలని అవసరమైతే మండల తహసిల్దార్ సహాయంతో మీ సేవ సెంటర్ సిబ్బందిని పాఠశాలలకు పిలిపించి విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తీసుకొని దరఖాస్తులను జనవరి 20 వ తేది లోపు సమర్పించాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సెలవులు తదుపరి పాఠశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవసరమైతే గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా పారిశుధ్య పనులు చేయించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం బియ్యం స్టాక్ పెట్టుకోవాలని కలెక్టర్ అన్నారు, సర్వ శిక్ష అభియాన్ కూడ సమీక్షి ంచారు. ఈ సమావేశంలో డి ఈ ఓ ఆశోక్, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ అధికారి దయానంద రాణి, కోఆర్డినేటర్లు రాంబాబు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



**బీబీనగర్, జనవరి 9 ప్రభాతవార్త:**

రోడ్డు భద్రత విషయంలో విద్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సిఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మన కేంద్రంలోని బాపు జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఎం. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు ప్రమాదాలు జరగవని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. మాధవి, ఎస్ ఐ విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా పట్టివేత

**- వ్యక్తిపై కేసు నమోదు**

**అడ్డగూడూరు, జనవరి 09 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన నిమ్మల శ్రీనివాస్ వ్యక్తి తన శ్రీనివాస కిరణంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిషేధిత చైనా మాంజాను అమ్ముతున్నట్లు సమాచారం అందింది. దీంతో స్థానిక ఎస్ఐ కె. వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేధిత చైనా మాంజాకు సంబంధించిన తొమ్మిది బండిళ్ల లభ్యమయ్యాయి. దీనితో నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# గిరిజన బాలికల వసతిగృహంలో సంక్రాంతి సంబరాలు..

..... కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతిగృహంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు అంబరాన్నంటాయి. వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా



పాల్గొన్నారు. పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా వసతిగృహ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో అలంకరించారు. పాల పొంగులు, భోగి మంటలు వేసి, సంక్రాంతి పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా హరిదాసు వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



కొండమల్లేపల్లి, జనవరి 9, ప్రభాతవార్త: స్థానిక సోలిదార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాలకు కె.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో జి.సాదానందం ఆర్థిక సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు మాట్లాడుతూ సోలిదార్ తెలంగాణ బదిరీల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడలలో ప్రతిభావంతులై ఉత్తమ అవార్డులు పొందిన సందర్భాలు ఉన్నాయన్నారు. .ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా దుస్తులను పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా క్రీడా దుస్తుల దాత జై మారుతి బెంగళూరు బేకరీ నిర్వాహకులు జి సదానందంను పాఠశాల నిర్వాహకులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెంపిి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, భూతరాజు భరత్ కుమార్, నాగార్జున రెడ్డి, నెల్లికంటి గోపి, వసుకుల పరమేష్, లచ్చిరాం, సురేష్, చంద్రయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు అండగా ఉంటాను.

కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త: జిల్లాలో గీత కార్మికులకు అండగా ఉంటానని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలోని ద్వారకుంట గ్రామానికి చెందిన ఎడవెల్లి శ్రీనివాసు గత సంవత్సరం క్రితం తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి గాయాలైన సందర్భముగా ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించిన శాంక్షన్ లెటర్ ను అందజేసిన సందర్భముగా మాట్లాడినారు. గీత కార్మికులకు పెద్ద ఎత్తున ఆధునిక మోకులు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ఈ సందర్భంగా గౌడుల కోసం గీత కార్మికుల సంక్షేమానికి గౌడ సంఘ



నాయకుడు కేఎల్ఎన్ కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యురాలు ఎన్ పద్మావతి రెడ్డి, వేనేపల్లి చందర్రావు, పీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, పాలకి సురేష్, పాపారావు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త : స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ కు చెందిన రిక్రూటింగ్, స్టాఫ్పింగ్ కంపెనీ ఫ్యూచర్ ఫోకస్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం జరిగినట్లు తెలిపారు. ఫ్యూచర్ ఫోకస్ కంపెనీ ఏండి సయ్యద్ హీన ఆధ్వర్యంలో రిటన్ టెస్ట్, జాం పద్ధతి లో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కళాశాల విద్యార్థి నులకు 16 మంది ఎంపిక అయ్యారన్నారు. ఎంపిక అయిన విద్యార్థి నులకు వార్షిక వేతనం 4,80,000 ఉంటుందని కంపెనీ మానవ వనరుల అధికారులు వైష్ణవి, అనూష తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, టీపీవో పుష్ప లత, అధ్యాపకులు అభినందించారు.

## ప్రమాదవశాత్తు ఒకరు మృతి

మునగాల, జనవరి 9 , ప్రభాతవార్త

:ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సీతానగరంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పడిశాల విష్ణు (25) గ్రామంలోని ట్రాక్టర్ పని విషయమై వెళ్లిన తరుణంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ చెరువు కట్టపై జారిపడటంతో చెరువులో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు విష్ణు డ్రైవింగ్ వృత్తి లో పనులు నిర్వహిస్తూ జీవనం కొనసాగించేవాడని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన విష్ణు మృతి చెందడం పట్ల స్థానికులు బంధువులు కంటతడి పెట్టి బాధను వ్యక్తం చేశారు. దీంతో సీతానగరంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి - నలుగురు అరెస్ట్

మఠ్రిగూడ జనవరి 9 ప్రభాతవా

మఠ్రిగూడ మండలం ఖుదాభక్షపల్లి గ్రామ శివారులో బెట్టింగ్ పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరం పై దాడి నిర్వహించారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మఠ్రిగూడ మండలం ఖుదాభక్షపల్లి గ్రామానికి చెంది నశిరబోయిన మహేందర్, పాశం మహేందర్ రెడ్డి, కోట్ల మధుకర్, కరింగు నర్సింహ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు వారి వద్ద నుండి రూ.14,880 నగదుతో పాటు 4 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కృష్ణారెడ్డి హెచ్చరించారు.

# వారంలోగా లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించకపోతే ఉద్యమం.

### జన సమస్యలు పట్టించుకోని మంత్రి ఉత్తమ్ దంపతులు



కోదాడ, జనవరి 9, ప్రభాతవార్త: వారం రోజుల్లోగా మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో టిఆర్ఎస్ హయాంలో రూ.100 కోట్లతో నిర్మించిన 362 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించకపోతే లబ్ధిదారులతో కలిసి ఉద్యమం నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం బాలాజీ నగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి కలెక్టర్ పర్యవేక్షణలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయిందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా సమీపంలోనే విద్యుత్ సబ్ స్టేషన్, హెల్త్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించకపోవడం దారుణం అన్నారు. 50 లక్షలతో విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తే లబ్ధిదారులు ఇళ్లకు చేరవచ్చని, అయినప్పటికీ ఇక్కడ ప్రాతినిధ్య వహించే మంత్రిఉత్తమ్ పద్మావతి దంపతులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలలో మంత్రి ఉత్తం వెలువరించిన పి పి టి కి 85 లక్షల ఖర్చు అయిందని, అందులో సగం ఖర్చు పెడితే లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రజలకు తక్షణ అవసరమైన సమస్యలు పరిష్కరించకుండా నిరుపయోగమైన ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల ప్రాజెక్టుకు మాత్రం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ మంజూరు ఎందుకో ఇక్కడ ప్రజలందరికీ తెలుసునన్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జనాభాకు అనుగుణంగా శానిటేషన్ సిబ్బందిని తమ హయాములో పెంచినప్పటికీ ప్రస్తుతం వారిని అకారణంగా విధులనుండి తొలగించిన ఫలితంగా పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తమైందన్నారు. ఉత్తమ్ దంపతులకు నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదని, ప్రజలు తమ గోడును వివరించుకునేందుకు సమయం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు . సమస్యల పరిష్కారానికి అనివార్యమైన పరిస్థితిలో లబ్ధిదారులతో కలిసి ఉద్యమం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ పరిశీలనలో టిఆర్ఎస్ నాయకులు షేక్ నయీమ్, హనుమాన్ నాయక్, మాజీ కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, అలవాల వెంకట్, మేదరి లలిత, నాయకులు కర్ల సుందర్ బాబు, పిట్టల భాగ్యమ్మ, దొంగరి శ్రీనివాస్, చలిగంటి వెంకట్, రవి, చినబాబు, రాణి, పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నడిగూడెం, జనవరి 9, ప్రభాతవార్త : ముందస్తు సంక్రాంతి వేడుకలు మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హరిదాసు కీర్తనలు, బసవన్నల ఆటలు, జానపద నృత్యాలతో పాఠశాల ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ ఆధునిక కాలంలో అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఉద్దేశంతో వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉత్సవాలు దోహదపడతాయన్నారు. ముగ్గుల పోటీలను నిర్వహించగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి తమ నైపుణ్యాలను చాటుకున్నారు. సాంప్రదాయ కళలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలను ఆకర్షణీయంగా అలంకరించారు. భోగి మంటలు వేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను వేసుకొని పండుగ శోభను కనపరిచారు. గ్రామీణ కళా నైపుణ్యాన్ని చాటి చెప్పేలా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

మునగాల, జనవరి 9, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్ కళాశాల లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాల కార్యక్రమం లో మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి కలయిన పండుగలు యొక్క ఆవశ్యకతను తెలుపుతూ విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కళాశాల విద్యార్థినిలు వేసిన రంగవల్లులను పరిశీలించి విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గండు కోకిల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు అక్రమ వెంచర్ క్రషర్లపై చలించని అధికారులు...

### ... ముక్తకంఠంతో గ్రామస్తుల డిమాండ్ ను పట్టించుకోకుండా అవమానాలు....

### .. కోట్ల రూపాయల విలువైన భూమి సంపద కు ఎసరు.

.... రాజాపేట, జనవరి 9 ప్రభాతవార్త

ఆ గ్రామం అంతా ముక్తకంఠంతో జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపుతున్నారు. గత కొంత కాలం నుండి అధికారులకు జరుగుతున్న తప్పును చెబుతున్నప్పటికీ చెవికెక్కడం లేదు. చిన్నచిన్న పొరపాట్లను కూడా సహించకుండా వెంటనే స్పందించే అధికారులు కోట్ల రూపాయల విలువైన భూమి సంపదను అప్పనంగా కాజేస్తున్నప్పటికీ చలించకపోవడం పట్ల అధికారుల పనితీరుపై అనుమానాలు తీవ్ర తరం అవుతున్నాయి. రాజాపేట మండలం చెల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 32 బై 4 సర్వే నెంబర్లు అక్రమ కంపెనీ దర్జాగా కొనసాగడం కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ సంపదను కొల్లగొట్టడం యదేచ్ఛగా సాగుతోంది. పెద్ద పెద్ద క్రషర్లతో కోట్ల విలువైన రూపాయల కంకర ను అక్రమంగా తరలిస్తున్నారు. మైనింగ్ పొల్యూషన్ బోర్డులకు వేర్వేరుగా పత్రాలు సమర్పించడంతోపాటు విద్యుత్ శాఖకు, రెవెన్యూ శాఖకు ఎలాంటి దరఖాస్తులు లేకుండానే పనులు దొంగతనంగా దొరలా సాగుతూనే ఉన్నాయి. సుమారు 400 కోట్ల రూపాయల విలువైన భూమి చల్లూరు రెవెన్యూ పరిధిలో అక్రమంగా అనుభవించడం తప్పుడు రికార్డులు సృష్టించి అధికార పార్టీ అధికారుల అండతో శ్రీని డెవలపర్స్ అక్రమ దందా సాగిస్తున్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలని గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధుల హస్తం ఉందనే అనుమానాలు చెబుతున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర.



ఆలేరు, జనవరి 9, ప్రభాతవార్త :

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నిబంధనల్లో మార్పులు చేస్తోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ఈ పథకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. పేదలపై కక్షతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. నిబంధనల మార్పుల ముసుగులో ఉపాధి హామీ పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తోందని మండిపడ్డారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ. ఏజాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ, వెంకట స్వామి, ఎస్. విజయ్ కుమార్, చింతకింది మురళి, కాసుల భాస్కర్, బాబా పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రాజాపేట జనవరి 9 ప్రభాతవా

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా శుక్రవారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుండి ఇసుక తరలిస్తున్నట్లు స్టేషన్ ఇన్చార్జి ఏఎస్ఐ మైసయ్య తెలిపారు

## చల్లూరు కబడ్డీ జట్టుకు ప్రధమ బహుమతి

రాజాపేట జనవరి 9 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు ఉన్నత పాఠశాల కబడ్డీ జట్టు ఆరుట్ల కమలాదేవి స్మారక క్రీడల్లో ప్రధమ స్థానాన్ని దక్కించుకొని బహుమతి సాధించారు. ఆత్మకూర్ ఎం లో నిర్వహించిన పోటీలలో చల్లూరు జట్టు ప్రతిభను కనబరిచారు. ఎంఈఓ చందా రమేష్, ప్రధానోపాధ్యాయులు వసంత, సర్పంచి భీమగాని రూప బాల్ నరసయ్య, ఉపసర్పంచి బొంత సుధాకర్, ఉపాధ్యాయ బృందం అన్ని పార్టీల నాయకులు బహుమతి గెలుపొందిన కబడ్డీ జట్టును ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ తన పరచాలని కోరారు.

## నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శ్రీకారం



తుర్కపల్లి, జనవరి 9 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం గుజ్జవానికుంట తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా ప్రజల పాలన మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వ మంజూరు చేసిన నిధులతో ఆదనాధిక సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు .సొంత భవనము అందుబాటులోకి వస్తే గ్రామ అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం సులభతరం అవుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి రామచందర్, మాజీ గుగులోతు సక్రు నాయక్, ఉప సర్పంచ్ దిరావత్ సునీత లింగ నాయక్ , గుగులోతు గణేష్ నాయక్, గుగులోతు చందు నాయక్, గుగులోతు జెగిని సక్రు నాయక్, గుగులోతు హోలియా నాయక్ ,దిరావత్ జగనీ శంకర్ నాయక్, వేల్పుపల్లి వార్డు సభ్యుడు జేరిపోతుల యాదగిరి, మాజీ వార్డు సభ్యులు జేరిపోతుల నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు

### ఏఐసీసీ జనరల్ సెక్రటరీని సత్కరించిన కరాటే బాలు



రాజాపేట జనవరి 9 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే బాలు నీరటి బాలనర్సయ్య శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి సత్కరించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి విచ్చేసిన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ (తమిళనాడు ) పి. విశ్వనాథ్ ని యాదగిరిగుట్ట ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించారు. సత్కరించిన వారిలో కరాటే బాలు, పాండవుల బసవయ్య, మేడి కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, గాడిపల్లి శ్రవణ్ కుమార్ పాముకుంట సర్పంచ్ నరేష్ గౌడ్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి కిట్ అందజే

మోటకొండూర్, జనవరి 09, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మోటకొండూరు మండల యువజన కాంగ్రెస్



ఉపాధ్యక్షులు, గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యులు జూకంటి మధు స్వంత నిధులతో అంగన్ వాడి కెంద్రం 3 కుర్చీలు, పలకలు, పుస్తకాలు, టేబుల్స్, ఫ్యాన్, గ్యాస్ స్టవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్, మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ లు పాల్గోని మాట్లాడు తూ జూకంటి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వ హించడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు , గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ,వంగాల మహేందర్, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు , మాజీ మండల ఉపాధ్యక్షులు భుమాండ్ల అశోక్ , గాజుల వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ రెడ్డి, భూమండ్ల వెంకటేష్, కొల్లూరు రంజిత్, ఆలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ ఆలేటి ఉమేష్, వినయ్, ఉదయ్ పాల్గొన్నారు

### ఇన్చార్జి తహసిల్దార్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



రాజాపేట జనవరి 9 ప్రభాతవా

రాజపేట మండల తహసీల్దారుగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్ ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్. సర్పంచులు, ప్రతినిధులు మాజీ ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గతంలో కంటే ఈ ఏడాది బిర్లా నాయకత్వంలో మరింత అభివృది



రాజాపేట, జనవరి 9 ప్రభాతవా

గత ఏడాది కంటే ఈ సంవత్సరం రాజపేట మండలం ప్రభుత్వ బీర్ల ఐలయ్య నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్, పాముకుంట గ్రామ సర్పంచి రంగ నరేష్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్ లు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. పాముకుంట గ్రామా శాఖ బత్తిని పాండు, ఉప సర్పంచ్ ఎండీ షరీప్ ఆధ్వర్యంలో చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రంగ వీరాస్వామి, కొలిపాక వెంకట్నార్సు, ఎండీ కరీం,ఎస్కె మోలానా, మహేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, రంగ సాయిలు, బడే ఉపేంద్ర, జంగా మల్లయ్య, నరేష్, తదితరులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## మహేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల



రాజాపేట జనవరి 9 ప్రభాతవార్త

రాజపేట మండలం, కాల్వపల్లి గ్రామ ఐ ఎన్ టి యు సి327 యాదాద్రి భువనగిరి జిల్లా ట్రెజరర్ ఇంజ మహేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఇంజ నరసయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రే నోవా హాస్పిటల్, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి... ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య ప్రారంభించారు. అనంతరం ఇంజ మహేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్, ఇంజ లక్ష్మి, ఉప సర్పంచ్, కళ్లెం పాండరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నెమిల మహేందర్ గౌడ్, మండల నాయకులు, బుడిగ పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇంజ నరేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, రంగ నరేష్, చల్లూరు సర్పంచ్, రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ల ఫోరం, సుధాకర్, బీసీ నేత, జూకంటి ప్రవీణ్, కల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాకల శ్రీకాంత్, రేనోవ్ హాస్పిటల్ డాక్టర్, తులసి, దీపిక, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్.. బూడిద నవీన్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దేశం గర్వించదగ్గ మహిళా సావిత్రిబాయి పూలే

**సూర్యాపేట టౌన్, జనవరి 09, ప్రభాతవార్త:**

దేశం గర్వించదగ్గ మహిళా సావిత్రిబాయి పూలే అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీ ౹ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన సావిత్రిబాయి పూలేఅవార్డ్స్ 2026 ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి మాట్లాడారు. విద్య లేకనే విదేశీయులు మన దేశాన్ని వందల ఏండ్లు పాలించారని అన్నారు. అటువంటి సమయంలో విద్యావంతులకై కృషి చేసిన మొదటి మహిళా సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆనాడు అమెరికా వంటి అగ్ర దేశంలోనే మహిళలకు ఓటు హక్కు లేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో మహిళలలో చైతన్యం నింపిన మహిళా సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అని




పేర్కొన్నారు. అవార్డులు కొంతమందికే కాదని రాబోయే రోజుల్లో అర్హులందరికీ అందిద్దామని అన్నారు. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనలో అంతా భాగస్వాములు కావాలని అన్నారు. వచ్చే జయంతి నాటికి సొంత డబ్బులతో సూర్యాపేటలో సావిత్రి బాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బండి సైదులు గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, గుణగంటి సతీష్ గౌడ్, ఎరకుల సైదులు గౌడ్, నాయకులు పుట్టా కిషోర్, చలమల్ల నర్సింహ, మమత, నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూదానం

**మోతె, జనవరి 10 ప్రభాత వార్త.**

.మోతె మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కీర్తిశేషులు బట్టి పెళ్లి నరసయ్య గారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు బట్టి పెళ్లి మల్లయ్య, పూలమ్మ దంపతులు ఒక కుంట భూమిని దానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోలా లింగయ్య శుక్రవారం దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి దానం చేయడం అభినందనీయమని అన్నారు. మహిళా సంఘ భవన నిర్మాణం గ్రామాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ



సభ్యులు బట్టి పల్లి సతీష్, నవ్య, రాములమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు బట్టి పెళ్లి నాగ మల్లయ్య, మండవ శ్రీనివాస్, తాటికొండ సోమిరెడ్డి, కారింగుల లింగమూర్తి, కారింగుల సైదులు, వెంకట్ రెడ్డి, జానయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**మోతె, జనవరి 10 ప్రభాత వార్త**

...సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు ఇవ్వాలని, నూతన విద్యా విధానం (ఎన్ఈపీ)–2020ను రద్దు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా జాక్టో పిలుపు మేరకు మోతె మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి డి. లాలు, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి చి. సింహాద్రి పాల్గొని మాట్లాడారు. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నష్టం కలిగించేలా ఉన్న నూతన విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఎంఎల్సీ ఎన్నికల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు నష్టం కలిగించే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని



పునరుద్ధరించాలని పేర్కొన్నారు. వచ్చే నెల ఫిబ్రవరి 5న జరగనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వర్ రెడ్డి, శోభన్ బాబు, డి. శోభాబాయి, అమృతరెడ్డి, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు డి. కోటేశ్వరరావు, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు డి. నరేందర్, బి. చాంప్లా, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆర్. నాగయ్య, ప్రధాన కార్యదర్శి పి. ఆంజనేయులు తదితరులతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**తుంగతుర్తి. జనవరి 9 ప్రభాత వార్త**

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని డి ఐ ఈ ఓ భాను నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవములు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. జరగబోయే వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తెచ్చి పెట్టాలని అన్నారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టాయి. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మల్లెపాక సాయిబాబాను, డీఐఈఓ ను కళాశాల బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**హాలియా (తిరుమలగిరి సాగర్) జనవరి 09, ప్రభాతవార్త**



: మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల రంగుండ్ల తండ నందు ప్రధానోపాధ్యాయులు చింతరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థి ఆంగోతు ఈశ్వర్ హరిదాసు పాత్రతో అందరిని అలరించాడు అమ్మాయిలతో పాటు అబ్బాయిలు కూడా ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచారని అనంతరం భోగి మంటలు వేసి, గాలి పటాలు ఎగురవేసి పిల్లలు ఆనందించారని సూర్య గమనం ప్రకారం జరుపుకునే పండుగ సంక్రాంతి అని దాని విశిష్టతను తెలుసుకున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రజిత, వెంకటరమణ, విజిత, చైతన్య, రాజేష్, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు దావు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త)**



:జాజిరెడ్డిగూడెం మండలంలో అర్వపల్లిలో బి ఆర్ ఎస్ కార్యకర్త సాయిని రామ్ లక్ష్మణ్ ల బాబాయ్ సాయిని ఎల్లయ్య అనారోగ్యంతో మరణించడంతో జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ నివాళులు అర్పించికుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు పులిచర్ల ప్రభు యాదవ్, మామిడాల రాజలింగం, వై శ్రీకాంత్, వి వెంకన్న, అలాగే కుటుంబ సభ్యులు సాయిని యాగనందం, సాయిని కృష్ణ పాల్గొన్నారు.

## అర్వపల్లిలో శ్రీ హనుమాన్ మొబైల్ షాప్ ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 09 (ప్రభాత వార్త):**



అర్వపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ మొబైల్ షాప్ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్వపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉపసర్పంచ్ మామిడి శ్రీను, 8వ వార్డు మెంబర్ లింగంపల్లి సైదులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్, రాగి అనిల్, పగిడిమర్రి రామ్మూర్తి, కోపోజు వెంకన్న, కుంభం వెంకన్న తదితరులు హాజరై షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికులకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షి ంచారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



**సూర్యాపేట టౌన్, జనవరి 09, ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి చౌరస్తా వద్ద ఉయ్యాల ప్రభు కుమార్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించే మామ 90స్ కిచెన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేనారెడ్డి మాట్లాడుతూ. యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఎప్పుడు పట్టణ ప్రజలకు బిర్యానీ అలవాటు పడి కొత్తదనం వేచి చూసే సమయంలో నూతనత్వాన్ని కోరుకుంటారు అదే ట్రెండ్‌లో ప్రత్యేక తరహాలో స్పెషల్గా రాగి ముద్దను కలుపుతూ బగారా రైస్ తో నాన్ వెజ్ మూడు కూరలను అందిస్తూ నాణ్యత రుచి, శుచి పాటిస్తూ సరసమైన ధరలలో కష్టమర్లకు అందుబాటులో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణు, కొండపల్లి దిలీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జహీర్, భైరు వెంకన్న గౌడ్. పందిరి మల్లేష్, చెంచాల నిఖిల్ నాయుడు, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, టైసన్, నిర్వహకులు ఉయ్యాల ప్రభు కుమార్, శ్రీకాంత్, ఎల్గూరి యాదగిరి, ఎల్గూరి బాలు వెంకన్న, కిరణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

